ప్రజాశక్తి
బుధవారం 30 నవంబర్ 2022 8 పేజీలు
గుంటూరు పల్నాడు

అమరావతి అభివృద్ధిపై ప్రతిష్టంభన

- అయోమయంలో రైతులు
- డీలాపడ్డ రియల్టర్లు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

అమరావతి అభివృద్ధిపై కాలపరిమితి విధిస్తూ హైకోర్టు గత మార్చిలో ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు సోమవారం ఇచ్చిన స్టే ఉత్తర్వులపై రాజధానిలో రైతుల ప్లాట్ల అభివృద్ధిపై నిలినీడలు కమ్ముకుంటున్నాయి. అభివృద్ధి చేసిన ప్లాట్లు రైతులకు ఎప్పటికి దక్కుతాయన్నదీ ప్రశ్నార్థకంగా మారింది. ప్రస్తుత పరిస్థితుల్లో అమరావతి అభివృద్ధి పనులు ఎప్పటికి జరుగుతాయో తెలియని పరిస్థితుల్లో విజయవాడ-గుంటూరు పరిసరాల్లోని రియల్టర్లు కూడా డీలాపడ్డారు. సిఆర్‌డిఎకు భూ సమీకరణ ద్వారా భూములు ఇచ్చిన వారిలో కేవలం 29 గ్రామాల రైతులే కాకుండా రైతుల నుంచి భూములు కొనుగోలు చేసిన వివిధ తరగతుల ప్రజలు కూడా ప్రస్తుతం గందరగోళంలో ఉన్నారు.

భూ సమీకరణలో రైతులు 22,736 మంది భూములు ఇవ్వగా మరో ఆరు వేల మంది రైతుల నుంచి భూములు కొనుగోలు చేసి సిఆర్‌డిఎకు ఇచ్చిన వారు ఉన్నారు. వీరికి కూడా రైతులతో సమానంగా గృహనిర్మాణ, వాణిజ్య ప్లాట్లు కేటాయించినా మౌలిక సదుపాయల కల్పన నిలిచిపోవడంతో మూడున్నరేళ్లుగా క్రయ విక్రయాలు నిలిచిపోయాయి. కొన్ని నెలలుగా గుంటూరు, విజయవాడ పరిసర ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ లావాదేవీలు ఆశాజనకంగానే కొనసాగుతున్నా తాడికొండ, మంగళగిరి నియోజకవర్గాల్లోనే లావాదేవీలు మందగమనంగా సాగుతున్నాయి.

2014 డిసెంబరులో ఏర్పడిన సిఆర్‌డిఎ చట్టం ప్రకారం 2015 జనవరి 2 నుంచి 29 గ్రామాల్లో భూ సమీకరణ ప్రారంభమైంది. దాదాపు ఏడాది పాటు ఈ ప్రక్రియ కొనసాగింది. సిఆర్‌డిఎ చట్టం ప్రకారం మూడేళ్లలో భూములిచ్చిన రైతులకు అభివృద్ధి చేసిన ప్లాట్‌లను అప్పగించాల్సి ఉంది. కానీ గత ప్రభుత్వ హయాంలో నాలుగేళ్లలో ఈ ప్రక్రియ ఏమాత్రమూ ముందుకు సాగలేదు.

మొత్తం 33,771 ఎకరాల భూమిని రైతులు సిఆర్‌డిఎకు కేటాయించారు. ఇందుకు ప్రతిగా అభివృద్ధి చేసిన ప్లాట్లను ఇవ్వాల్సి ఉన్నా దాన్ని కాగితాలకే పరిమితం చేశారు. మొత్తం 16 ప్రాంతాల్లో ప్లాట్లు కేటాయించారు. గృహ అవసరాలు, వాణిజ్య అవసరాలకు కలిపి ఒక్కో రైతుకు రెండు రకాల ప్లాట్లు వచ్చాయి. మొత్తం 54 వేల పాట్లు ఏర్పాటు చేసినట్టు రికార్డులో చూపారు. మొత్తం 16 ప్యాకేజిల్లో చేపట్టిన పనులు గత ప్రభుత్వ హయాంలో 4.45 శాతమే పూర్తి కాగా వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత ఈ పనులు పూర్తిగా నిలిచిపోయాయి.

ఈ నేపథ్యంలో గత మార్చిలో అభివృద్ధి చేసిన ప్లాట్లను మూడు నెలల్లో రైతులకు అప్పగించాలని హైకోర్టు ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలను ప్రభుత్వం అమలు చేయలేదు. ఈ ఆదేశాలపై తాజాగా సోమవారం సుప్రీంకోర్టు స్టే ఇచ్చింది. అమరావతిలో ఎటువంటి అభివృద్ధి లేక 2లో

ఉపాధ్యాయులపై నిర్బాంధాలకు యుటిఎఫ్ ఖండన

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ఉపాధ్యాయులకు ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.1,826 కోట్లకుపైగా బకాయిల కోసం విజయవాడలో బుధవారం యుటిఎఫ్ చేపట్టిన ధర్నా భగ్నానికి ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్బంధ పద్ధతులను యుటిఎఫ్ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.ప్రేమ్‌కుమార్, జి.విజయసారధి మంగళవారం ఒక ప్రకటన జారీ చేశారు. ధర్నాకు పోలీసులు అనుమతి ఉన్నా మరోవైపు పల్నాడు జిల్లాలో అనేక ప్రాంతాల్లో 230 మంది ఉపాధ్యాయులకు పోలీసులు నోటీసులు ఇవ్వడం, ముఖ్యకార్యకర్తలను గృహ నిర్బంధంలో ఉంచడం దారుణమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను బైండోవర్ చేయడం, ఇళ్ల వద్ద పోలీసుల కాపలా ఉంచడం, పాఠశాల్లో విద్యార్థుల మధ్య అనుచితంగా ప్రవర్తిస్తూ నోటీసులివ్వడం సరైన పద్ధతి కాదని తప్పుబట్టారు. ఉపాధ్యాయులు దాచుకున్న నగదు ఇవ్వాలని అడగడం కూడా ప్రభుత్వం నేరంగా భావిస్తోందని విమర్శించారు.

బాలుడిపై లైంగిక వేధింపుల కేసులో సంచలన తీర్పు

నలుగురుకి యావజ్జీవం

ప్రజాశక్తి-తెనాలి

బాలుడిపై పాశవికంగా లైంగిక దాడికి పాల్పడిన కేసులో దోషులుగా తేలిన నలుగురికి యావజ్జీవ కఠిన కారాగార శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పును మంగళవారం వెలువరించారు. రూరల్ ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వర్లు వివరాల ప్రకారం.. మండలంలోని పెదరావూరుకు చెందిన తొమ్మిదేళ్ల బాలుడిపై అదే గ్రామానికి చెందిన సయ్యద్ ఫిరోజ్, షేక్ దస్తగిరి, షేక్ సుభాని అలియాస్ చిలకా సుభాని, షేక్ సుభాని 2013 మార్చి 8న, అదే ఏడాది ఏప్రిల్ 9న లైంగిక దాడి చేశారు. అదే ఏడాది మే 7న బాలుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితులపై పోక్సో, ఇతర చట్టాలపై అప్పటి ఎస్ఐ షేక్ మౌలాసా హెబ్ కేసు నమోదు చేశారు. కేసు మంగళవారం గుంటూరు ప్రత్యేక కోర్టులో విచారణకు రావటంతో సాక్ష్యాధారాలను పరిశీలించిన మీదట నిందితులు నలుగురికి యావజ్జీవ కారాగార శిక్ష, ఒకొక్కరికి రూ.4 వేల చొప్పున జరిమానా విదిస్తూ న్యాయమూర్తి కె.రామకృష్ణారావు తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ తరపున సీనియర్ ఏపిపి కె.శ్యామలాదేవి వాదించారు. డీఎస్పీ కె.స్రవంతిరాయ్ ఆధ్వర్యంలో రూరల్ సిఐ సుబ్రహ్మణ్యం, ఎస్ఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది సకాలంలో సాక్షులు హాజరయ్యేలా, భవిష్యత్‌లో వారికి ఎలాంటి ఇబ్బందీ లేకుండా చర్యలు తీసుకున్నారు.

మిర్చిపైరును పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు పాశం రామారావు తదితరులు

మిర్చిలో తెగుళ్ల బెడద

రైతులను ప్రభుత్వం ఇప్పుడైనా ఆదుకోవాలి : రైతు సంఘం

ప్రజాశక్తి - పెదనందిపాడు

మిర్చిలో నల్ల తామర తెగులు వ్యాపిస్తోందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాశం రామారావు ఆందోళన వ్యక్తం చేశారు. పెదనందిపాడు, కాకుమాను మండలాల్లో రైతులతో సమావేశమైన నాయకులు 2లో

నేడు జగనన్న విద్యాదీవెన విడుదల

గుంటూరు జిల్లాలో 40,059 మందికి, పల్నాడు జిల్లాలో 43,558 మంది విద్యార్థులకు అర్హత

2 లో

ప్రారంభ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రభుత్వ విద్యకు ఎన్ఇపి ప్రమాదకరం

- ఈ విధానాన్ని ప్రజలంతా వ్యతిరేకించాలి
- టీచర్ పోస్టులు భర్తీలో ప్రభుత్వం నిర్లక్ష్యం
- పల్నాడు జిల్లాలో విద్యాభివృద్ధికి చర్యలు అవసరం
- ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా ప్రథమ మహాసభలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

2 లో

నేతన్న నేస్తం ద్వారా చేయూత

రాష్ట్రస్థాయి చేనేత వస్త్ర ప్రదర్శన ప్రారంభోత్సంలో వక్తలు

8లో

సచివాలాయ వ్యవస్థ ద్వారా గ్రామకంఠాల రీసర్వే

5లో

కేంద్ర పంచాయతీరాజ్ శాఖ జెసి అలోక్ ప్రేమ్‌నగర్

ప్రభుత్వ విద్యకు ఎన్ఇపి ప్రమాదకరం

- ఈ విధానాన్ని ప్రజలంతా వ్యతిరేకించాలి
- టీచర్ పోస్టులు భర్తీలో ప్రభుత్వం నిర్లక్ష్యం
- పల్నాడు జిల్లాలో విద్యాభివృద్ధికి చర్యలు అవసరం
- ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా మహాసభలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

జెండావిష్కరణలో విద్యార్థి సంఘాల నాయకులు, ఎమ్మెల్సీ కె.ఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి - మాచర్ల

కేంద్రం ప్రభుత్వం తెస్తున్న నూతన జాతీయ విద్యా విధానం-2020 (ఎన్ఇపి)ను ప్రజలంతా వ్యతిరేకించాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పిలుపునిచ్చారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) పల్నాడు జిల్లా మొదటి మహాసభ స్థానిక యాపిల్ ఐఐటి స్కూల్ అవరణలో మంగళవారం ప్రారంభమైంది. అధ్యక్ష వర్గంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.సాయికుమార్, రాజు వ్యవహరించారు. తొలుత జెండా ఆవిష్కరణ అనంతరం నిర్వహించిన ప్రారంభం సభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రభుత్వ విద్య రంగానికి నష్టం వాటిల్లేలా, ప్రైవేటు విద్యను ప్రోత్సహించేలా నూతన జాతీయ విద్యావిదానం ఉందని, దీన్ని తమిళనాడు, కేరళ రాష్ట్రాలు వ్యతిరేకించాయని చెప్పారు. అంధ్రప్రదేశ్ ప్రభుత్వం సైతం ఈ విధానానికి వ్యతిరేకంగా స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. 3, 4, 5 తరగతుల విలీనం వల్ల ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో చేరికలు పెద్దఎత్తున తగ్గాయని, లక్షల సంఖ్యలో ప్రవేట్ స్కూల్స్‌కు మారాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలిపారు. వీటిపై తల్లిదండ్రులను అప్రమత్తం చేయాలని, ప్రభుత్వం దిగివచ్చేలా ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు. మరోవైపు ప్రభుత్వ పాఠశాలలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా టీచర్ పోస్టులను భర్తీ చేయడం లేదని, 20 వేల టీచర్ పోస్టుల భర్తీలోనూ అలసత్వంగా ఉందని విమర్శించారు. గురజాల మండలం మాడుగుల పాఠశాలలో ఇద్దరే టీచర్లు ఉన్నందున మరికొందర్ని నియమించాలని విద్యార్థులు ఆందోళన చేయగా ప్రభుత్వం హెచ్ఎంను సస్పెండ్ చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూనివర్సిటీల్లోనూ 4 వేల వరకూ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే ఉపాధ్యాయ సంఘాల సలహాలు తీసుకోవాలని సూచించారు. పల్నాడు జిల్లా అక్ష్యరాస్యత చాల తక్కువగా ఉందని, టీచర్ పోస్టులను సత్వరమే భర్తీ చేయాలని కోరారు. నర్సరావుపేట, మాచర్లలో పిజి సెంటర్లు ఏర్పాటు చేసి వాటిని యూనివర్శిటీల స్థాయి ఎదిగేలా నిధులివ్వాలన్నారు. మాచర్ల లేదా కారంపూడిలో పాలిటెక్నిక్ కాలేజి, పిడుగురాళ్ల, గురజాలలో డిగ్రీ కాలేజీలను, వినుకొండలో హార్టికల్చర్ కాలేజీని, మాచర్లలో ఇంజినీరింగ్ కాలేజీని ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై ఎమ్మెల్సీగా తానూ ఈ ప్రాంత ఎమ్మెల్యేలను సమన్వయం చేసుకుని కృషి చేస్తానని చెప్పారు. 1970లో ఏర్పాటైనట ఎస్ఎఫ్ఐలో తానూ పని చేశానని, అందరికీ సమానంగా, శాస్త్రీయమైన విద్యా అందే లక్ష్యంతో పని చేస్తోందని అన్నారు. తద్వారా మాత్రమే అందరూ ఉన్నత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పోందుతారని, సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగుతాయని తెలిపారు. ఇందుకోసం చేసే ఉద్యమాలకు తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు శాంతిభాయ్ మాట్లాడుతూ దేశాభివృద్ధి విద్యార్థులతో ముడిపడి ఉంటుందని, విద్యా రంగంలో వస్తున్న మార్పులను అధ్యయనం చేస్తు సమాజానికి మేలు జరిగేలా పోరాడాలని ఉద్బోధించారు. జన విజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షులు కె.ఆదినారాయణ, ఉపాధ్యక్షులు జెవికెఎస్ ప్రసాదులు మాట్లాడుతూ తాము ఎస్ఎఫ్ఐ నిర్వహించిన ఉచిత ఎం.సెట్, పాలిటెక్నిక్ తదితర శిక్షణల్లో తాము బోధించామని, శిక్షణకు వచ్చినవారంతా ఉత్తీర్ణత సాధించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు నాసర్‌రెడ్డి, రత్నకూమారి, నాగరాజు,ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు లింగయ్య, లక్ష్మీశ్వరరెడ్డి, ఎస్ఎఫ్ఐ నాయకులు కె.నవిత, టి.వంశీ, అమూల్య, అమర్‌నాథ్, రాఘవేంద్ర, వి.చైతన్య, దుర్గారావు పాల్గొన్నారు.

నేడు జగనన్న విద్యాదీవెన విడుదల

గుంటూరు జిల్లాలో 40,059 మందికి, పల్నాడు జిల్లాలో 43,558 మందికి అర్హత

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

విద్యార్థులకు జగనన్న విద్యాదీవెన నిధులు నేడు విడుదల కానున్నాయి. అన్నమయ్య జిల్లాలోని, మదనపల్లిలో జరిగే రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తారు. కాగా గుంటూరు జిల్లాలో అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని ఎస్సీ వెల్ఫేర్ డైరెక్టర్ నుండి అందిన ఆదేశాల మేరకు ఎస్సీ, ఎస్టీ, బిసి శాఖల అధికారుల్ని నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జులుగా నియమించినట్లు ఎస్సీ వెల్ఫేర్, సాధికారిత అధికారి డి.మధుసూదనరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు తూర్పు నియోజక వర్గానికి జిల్లా ఎస్సి వెల్ఫేర్, సాధికారిత అధికారి, గుంటూరు పశ్చిమకు ఎస్సీ కార్పొరేషన్ ఇడి, ప్రత్తిపాడుకు డిటిడబ్ల్యూఒ, పొన్నూరుకు గుంటూరు రూరల్ ఎబిసిడబ్ల్యూఒ, మంగళగిరికి బిసి కార్పొరేషన్ ఇడి, తాడికొండకు గుంటూరు అర్బన్ ఎబిసిడబ్ల్యూఒ, తెనాలికి గుంటూరు ఎఎస్‌డబ్ల్యూఒ ఇన్‌ఛార్జులుగా నియమితులయ్యారు. గుంటూరు జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలోని 40,059 మంది లబ్ధిదారులకు రూ.30.03 కోట్లు జమ కానున్నాయి.

ఇదిలా ఉండగా పల్నాడు జిల్లాలో 43,558 మందికి రూ.31.28 కోట్లు జమ కానున్నట్లు జిల్లా కలెక్టర్ శివశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. వీరిలో ఎస్సీ- 9147, ఎస్టీ-3285, బీసీ-12975, ఈబీసీ-10950, కాపు-3131, ముస్లిమ్ మైనారిటీ- 3915, క్రిస్టియన్ మైనారిటీ-155 మంది ఉన్నారని వివరించారు. నగదు ఆయా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమవుతాయని తెలిపారు.

మిర్చిలో తెగుళ్ల బెడద

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం తెగులు సోకిన పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ మిర్చి సాగుకు ఎకరాకు కౌలు కాకుండా రూ.40 వేల వరకు పెట్టుబడి పెట్టారని, ప్రారంభంలో అధిక వర్షాల వల్ల రెండు సార్లు నారు దెబ్బతినగా, మళ్లీ నాడుకోవడం వల్ల ఎకరానికి రూ.30 వేల వరకు రైతులు నష్టపోయారని తెలిపారు. ప్రస్తుతం నల్లతామర తెగులు రైతులను ఆందోళనకు గురి చేస్తోందన్నారు. గతేడాది అధిక వర్షాలు, ఎర్ర నల్లి వల్ల తీవ్రంగా నష్టపోగా ప్రభుత్వం అరకొర సాయంతో సరిపెట్టిందని విమర్శించారు. ఈ ఏడాదైనా సరైన చర్యలు తీసుకోవాలని కోరారు. పత్తి కొనుగోలుకు సిసిఐ ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతోపాటు మద్దతు ధర రూ.10 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా నల్ల తామర తెగులపై మండల వ్యవసాయ అధికారిని బి.సుధారాణిని నాయకులు సంప్రదించారు. తెగులు ప్రస్తుతం అదుపులోనే ఉందని, నివారణ చర్యల కోసం రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని అధికారి సమాధానమిచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎం.వెంకటేశ్వర్లు, కె.వెంకట శివరావు, జె.రామారావు, పి.సుధీర్, సిహెచ్.యానాదులు, పి.రమేష్, సిహెచ్ శివకృష్ణ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి- ప్రత్తిపాడు

ప్రత్తిపాడు నియోజకవర్గం పరిదిలోని వట్టి చెరుకూరు మండలం కొర్నేపాడు గ్రామంలో చిలకా మహాలక్ష్మి కిడ్నీ సమస్యతో బాధ పడుతూ సోమవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న వట్టిచేరుకూరు ఎంపిపి బర్త చీలకా సుబ్బారావు కొర్నేపాడులోని ఆమె పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించి సానుభూతి తెలిపారు.

అమరావతి అభివృద్ధిపై ప్రతిష్టంభన

(మొదటి పేజీ తరువాయి)

హైకోర్టు తీర్పు తరువాతా గత 8 నెలల కాలంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఏమాత్రం పుంజుకోలేదు. సుప్రీంకోర్టు తీర్పు తరువాత రాజధాని ప్రాంతంలో భూముల క్రయ విక్రయాలపై మరింత ప్రతిష్ఠంభన పెరిగింది.

మరోవైపు వికేంద్రీకరణ తమ లక్ష్యం అని ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి మంగళవారం ప్రకటించారు. న్యాయ ప్రక్రియకు లోబడి త్వరలో మూడు రాజధానుల చట్టం పగడ్బందీగా తీసుకువస్తామని ఆయన చెప్పారు. దీంతో తమ ఆశలు ఎప్పటికి నెరవేరుతాయన్నదీ రైతులు, రియల్టర్లలో తీవ్ర నైరాశ్యంలో చిక్కుకున్నారు. వైసిపి అధికారంలోకి వచ్చాక రాజధాని అమరావతి ప్రాధాన్యత కోల్పోయేలా చేసి తమ ప్రాంతంలో భూముల విలువను తగ్గించి తమకు తీవ్ర నష్టం చేశారని రైతులు వాపోతున్నారు. రాజధానిలో గజం రూ.లక్ష పలుకుతుందని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన భరోసాతో రైతులు భూ సమీకరణలో 33,717 ఎకరాలను ఇచ్చారు. కానీ ఇప్పుడు పరిస్థితి తలకిందులైంది. 2014 నుంచి 2018 వరకు జరిగిన క్రయ విక్రయాలతో పోల్చితే గత మూడున్నరేళ్లలో నామమాత్రంగా కూడా లావాదేవీలు జరగడం లేదు.

రైతులకు త్వరలోనే భూ హక్కు పత్రాలు : జెసి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

జగనన్న శాస్వత భూహక్కు-భూ రక్ష పథకం ద్వారా పల్నాడు జిల్లాలోని 80 గ్రామాల్లో రీసర్వేను పూర్తి చేశామని జెసి శ్యాంప్రసాద్ తెలిపారు. మండల కేంద్రమైన యడ్లపాడులో రీ సర్వేను మంగళవారం పరిశీలించిన జెసి మాట్లాడుతూ 70 గ్రామాలకు సంబంధించి అన్ని రికార్డుల ప్రకారం పనులు పూర్తి చేశామన్నారు. పత్రాలు జిల్లాకు వచ్చాయన్నారు. త్వరలో జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేల ద్వారా రైతులకు పంపిణీ చేస్తామని తెలిపారు.

పన్నుల బకాయిలు చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పడండి

కమిషనర్‌కు చెక్కును అందచేస్తున్న నాగవంశీ

ప్రజాశక్తి-గుంటూరు

నగరపాలక సంస్థకు పన్ను బకాయిలు పూర్తి స్థాయిలో చెల్లించి, నగరాభివృద్ధికి సహకరించాలని, నిర్మాణాలకు ముందే ఖాళీ స్థల పన్నులు చెల్లిస్తేనే ఆక్యుపెన్సీ, మార్టిగేజ్ విడుదల చేస్తామని నగర కమిషనర్ కీర్తి చేకూరి అన్నారు. స్థానిక జిటి రోడ్డులో నిర్మించిన జ్యోతిర్మయి ప్రాపర్టీస్ నగరపాలక సంస్థకు చెల్లించాల్సిన ఖాళీ స్థల పన్ను రూ.1.5 కోట్ల చెక్‌ను సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పి.నాగవంశీ మంగళవారం నగర కమిషనర్‌కు అందచేశారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రతి ఖాళీ స్థలానికి పన్ను చెల్లించాలని, చెల్లించకుంటే అందులో నిర్మాణం చేసిన భవనాలకు ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ జారీ చేయబోమని స్పష్టం చేశారు. బకాయి పన్నులు చెల్లించినట్లు రెవెన్యూ అధికారి సర్టిపై చేయాలన్నారు. సచివాలయాల వారీగా పన్ను విధింపు, వసూళ్ళపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టామన్నారు. ఖాళీ స్థల పన్ను చెల్లించిన జ్యోతిర్మయి ప్రాపర్టీస్ యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, రెవెన్యూ అధికారి రవి కుమార్ పాల్గొన్నారు.

మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి	: 31,678
మిర్చి ఎగుమతి	: 30,455
మిర్చి నిల్వ	: 11,791

మిర్చి ధరలు

	రూపాయలలో
334	10000 - 25000
నెం.5	15500 - 24000
273	18000 - 21700
341	13000 - 26000
4884	17500 - 17500
నాన్ ఎసి	
తేజ	10000 - 22500
బడిగి	13000 - 27500
దేవనూరు డీలక్స్	12000 - 27000
తాలుకాయలు	4,500 - 14,000
	ఎసి
334	13500 - 26500
273	22000 - 22000
341	16000 - 26500
4884	20000 - 20500
తేజ	9500 - 21500
బడిగి	18000 - 27000
తాలుకాయలు	5,500 - 12,500

పోలీస్ స్టేషన్ తనిఖీ

ప్రజాశక్తి-రొంపిచర్ల: రొంపిచర్ల పోలీస్ స్టేషన్‌ను మంగళవారం నరసరావుపేట డిఎస్‌పి కె.విజయభాస్కర్ తనిఖీ చేశారు. స్టేషన్‌లో రికార్డులను, సిబ్బంది పనితీరును పరిశీలించి తగు సూచనలు చేశారు. విధినిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. వార్షిక తనిఖీలో భాగంగా తనిఖీ చేశామని, పెండింగ్‌లో ఉన్న కేసులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సిబ్బంది పనితీరుకు ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. తొలుత పోలీసుల నుండి గౌరవవందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట రూరల్ సిఐ భక్తవత్సల్ రెడ్డి, ఎస్ఐ సురేష్ బాబు, పోలీసులు పాల్గొన్నారు.

బీసీ భవన్‌కు స్థల కేటాయింపుపై హర్షం

ప్రజాశక్తి - రొంపిచర్ల

బిసి భవన్‌కు నరసరావుపేటలో స్థలం కేటాయిం చడంపై బిసి సంక్షేమ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సంఘం మండల కమిటీ సమావేశం మండల కేంద్రమైన రొంపిచర్లలో మంగళవారం నిర్వహించారు. నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎస్.తిమ్మరాజు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావుపూలే వర్ధంతి సభలో స్థల కేటాయింపునకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హామీనిచ్చి నిలబెట్టుకున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బిసి సంక్షేమ హాస్టళ్లను నాడు-నేడు కింద మరమ్మతులు చేయిస్తామని ప్రభుత్వం ప్రకటించడమూ హర్షణీయమన్నారు. సమావేశంలో నాయకులు ఎ.వెంకటేశ్వర్లు, ఎస్.అనంతరామరాజు, సిహెచ్. సత్యనారాయణరాజు, ఎం.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్‌కు గాయాలు

ప్రజాశక్తి- అచ్చంపేట

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆటో డ్రైవర్ తిమోతి

రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్‌కు తీవ్రగాయాలైన సంఘటన మండలంలోని గింజుపల్లి గ్రామ సమీపంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల ప్రకారం కొండూరు గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ బోరుపోతు తిమోతి ఆటోలో మాదిపాడు వైపు వెళ్తుండగా గింజుపల్లి సమీపంలో ఆటో అదుపుతప్పి బోల్తా కొట్టింది. దీంతో ప్రమాదంలో తిమోతి రెండు కాళ్ళకు తీవ్రంగా గాయాలయ్యాయి స్థానికులు సమాచారంతో 108 అంబులెన్స్ ద్వారా సత్తెనపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రకటన

మా క్లయింటు గుంటూరుజిల్లా, తెనాలి మండలం, పెదరావూరు గ్రామ కాపురస్తుడు కావూరి సూర్య నారాయణ గారి కుమారుడు వెంకట సత్యనారాయణ గారి సంజాయిషీ పొంది ఇచ్చిన పేపరు ప్రకటన.

తెనాలి పట్టణ కొత్తపేట కాపురస్తురాలైన పోతాప్రగడ సంధ్య వైఫ్ ఆఫ్ శ్రీనివాస గోపాలకృష్ణ కిరణ్ గారికి సంబంధించిన గుంటూరు జిల్లా, మంగళగిరి పట్టణమునకు సంబంధించిన నివేశన స్థలమును, సదరు సంధ్యగారు వారి పిల్లల చదువులు నిమిత్తం అమ్మజూపగా అందులకు నా క్లయింటు కొనుటకు అంగీకరించియున్నారు. దిగువ షెడ్యూలు ఆస్తి పోతాప్రగడ సంధ్య గారికి వారి తండ్రి గారైనప్రభల గోపాలకృష్ణమూర్తి సన్నాఫ్ సత్యనారాయణ విజయవాడ వాస్తవ్యులకు ఏకైక కుమార్తె అయివుండి ఆయన మరణానంతరం అనగా 30-12-1995 నుండి సంధ్య గారికి పూర్తి హక్కులతో సంక్రమించి అప్పటి నుండి సదరు సంధ్యగారు స్వాధీనానుభవములో ఉండి వున్నది. సదరు దిగువ షెడ్యూల్ ఆస్తిని మా క్లయింటు కొనుటకు అంగీకారం తెలిపి బయానాగా కొంత నగదును చెల్లించి అగ్రిమెంటు వ్రాయించుకొని యున్నాడు. సదరు దిగుబాటు విక్రయ ప్రతిఫలమును 10 రోజుల లోగా చెల్లించి రిజిష్టర్ చేయించుకొనుటకు సిద్ధముగా ఉండిఉన్నాడు. కావున సదరు దిగువ షెడ్యూల్ ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి అభ్యంతరములు గాని, లేదా ఇతర లావాదేవీలుగాని ఉన్నచో ఈ ప్రకటన దరిమిలా వారం రోజులలోగా మా క్లయింటుకుగాని, వారి అడ్వకేటునకు గాని తెలియజేయవలసినదిగా ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. ఎలాంటి అభ్యంతరములు లేనిచో ఈ దిగువ షెడ్యూలు ఆస్తి ఎలాంటి వివాదము లేని ఆస్తిగా భావించి మా క్లయింటు పోతాప్రగడ సంధ్య గారి ద్వారా రిజిస్ట్రేషన్ ద్వాఅ దస్తావేజు పొందుటకు సిద్ధపడి ఉన్నాడని తెలియజేయడమైనది.

షెడ్యూల్ :

గుంటూరుజిల్లా, మంగళగిరి సబ్ డిస్ట్రిక్, మంగళగిరి పట్టణం, సర్వే నెం. 25/ఎ, ప్లాట్ నెం.9, నియ్ డోర్ నెం.11-85, విస్తీర్ణం చ.గ.ల నివేశన స్థలము.

తూర్పు : 33 అడుగుల రోడ్డు 48.0 అడుగులు

దక్షిణం : 33 అడుగుల ఓడ్డు 74.0 అడుగులు

పడమర : ఎన్.వి.ప్రసాద్ మరియు ఇతరులు 35.0 అడుగులు

ఉత్తరం : గాదె రమాదేవి వగైరాల హద్దు 46.6 అడుగులు

ఈ నాలుగు హద్దుల మధ్య 278 చ.గ.ల సరియగు 233.52 చ.మీ.ల ఖాళీ నివేశన స్థలము.

తేది: 29-11-2022

మందలపు వేణుగోపాలరావు,
అడ్వకేట్, తెనాలి.
సెల్ : 98482 51024.

GENERAL NOTICE
IN THE COURT OF THE HON'BLE I ADDL. SENIOR CIVIL JUDGE::GUNTUR
I.P. No. 90 / 2022

Between:-
Shaik Imamsa,S/o.Salam,R/o.Door No:8-27-24, BTR Nagar,1st lane Kakani Road,Guntur. ....Petitioner

and

1)Shaik Subhani,S/o.Peerbuda,R/o.D.No;15-3-4, Kondaveedu Vil., Edlapadu Md., Guntur Dist., 2) M/s. Shri Ram Transport Finance Com. Ltd. Rep. by.its Authorised Signatory #5-87-37/4, 2nd Floor, lakshmipuram, Mainroad, 4/1 Shankarvilas, Guntur., 3)Mohammed Ali, S/o.Khasim Saheb,R/o. D.No:16-28/2, Kondaveedu(Vil), Edlapadu(Md), Guntur Dist., 4)Shaik Gansaida,S/o.Chinakaleesha Vali, R/o. D.No:10-40-48, Bose Bazar, Perecherla(Vil), Medikonduru(Md), Guntur Dist., 5)Shaik Shabeer, S/o.Khasim, R/o.D.No:12/108, Medikonduru (Vil&Md), Guntur Dist., 6)M.Samba Siva Rao, S/o.Not Known,R/o.D.No:2-12, Nimmagaddavari Palem, Prathipadu(Md), Guntur Dist.,7)P.Suresh Babu, S/o. Yehalu,R/o.D.No:9-4-125B,Takkellapadu Post, Pedakakani(Md), Guntur Dist., 8)Kanneganti Samba Siva Rao,S/o.Subba Rao,R/o.D.No:24-149/4, Vijendla(Vil),Chebrolu(Md),Guntur Dist., 9) Yennamreddy Anki Reddy, S/o.Sambi Reddy, R/o. D.No:24-149/4, Vijendla(Vil), Chebrolu (Md), Guntur Dist.,10)The Official Receiver, Dist. Courts Compound, Guntur. ....Respondents

పైనెంబరు ఐ.పి.లోని పిటీషనర్ తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమనికోరుతూ ఈనెంబరు ఐ.పి.నిదాఖలు చేయగా సదరు పిటీషన్‌పై ఎవరికైనా అభ్యంతరములు వుంటే తెలుపుకొన వలసి నదిగా శ్రీకోర్టువారు జనరల్‌నోటీసు నిమిత్తం **ది.05-12-2022**కి వాయిదావేసినారు. కావున ఆరోజు **ఉ॥గం॥10.30** ని॥లకు పైకోర్టువారి ఎదుట ఆక్షేపణలు వున్నవారు స్వయంగా గాని, ప్లీడరుగారి ద్వారా గాని హాజరై తమకుగల ఆక్షేపణలను తెలుపు కొనవలెను లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 05-12 -2022

MUPPANENI CHOWDARY RAO
Advocate for Petitioner, Guntur

NOTICE
IN THE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE:: GUNTUR
I.A.No: 23/2020 in O.S No: 730 / 2015

Between:
Chennamsetty Adiseshamma ... Petitioner

And

Jonnakuti Hussainamma & Others ...Respondents

To,
R-2: Reddy Nagamani, W/o.Venkateswara Rao,R/o.Door No:8-1-96/A, 3 rd Lane, Butchaiahthota, Guntur(Town & Dist.)

పై నెంబరు దావాలో ఫైనల్ డిక్రీ పిటీషన్ దాఖలు చేయగా సదరు పిటీషనులో 2వ రెస్పాండెంట్ అయిన మీకు పై కోర్టు నుండి నోటీసులు పంపించినను మీరు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:30-12-2022 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకోగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 30-12-2022

C.D.భగవాన్,
పిటీషనర్ తరపు అడ్వకేట్,
డొంకరోడ్డు, గుంటూరు,
సెల్:9440214578.

NOTICE
IN THE COURT OF THE III ADDL.DIST. JUDGE:: GUNTUR
I.A.No:73/2020 in A.S No: 151 / 2015

Between:
Champa Devi . ...Petitioner /Appellant
And
Moparthi Suri Babu & Others .... Respondents

To
R-1: Moparthi Suri Babu, S/o.Late Anjaiah,
R-5: Moparthi Ram Babu, S/o.Late Anjaiah,
Both are R/o.Backside of Buddastatue,7 th line Srinagar, Guntur.

పై నెంబరు అప్పీలులోని ఐ.ఎ. పిటీషన్ నెం.73/2020లో **1&5** వ రెస్పాండెంట్స్ అయిన మీకు పై కోర్టు వారి నుండి అనేక సార్లు నోటీసులు పంపినను తీసుకోనక కాలయాపన చేయుచున్నందున మీ నోటీసును ఈపేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది: 28-12-2022 కి వాయిదా వేసినారు.కావున ఆరోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీద మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించబడును.

వాయిదా తేది: 28-12-2022

యడ్లపల్లి రామ శేషయ్య,
మల్లెల నర్మద,
అప్పిలెంటు తరపు అడ్వకేట్స్,
4/3 అరండల్ పేట, గుంటూరు.
సెల్: 9440201367

దావా సమన్లు
మహారాజ శ్రీ గుంటూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో.
O.S No: 166 / 2019

బిట్వీన్:
పావులూరు రవీంద్రబాబు@ పావులూరి రవీంద్రబాబు ....వాది

ఎదిరి

బానా అమర చంద్రా రెడ్డి ...ప్రతివాది

To,
బానా అమర చంద్రా రెడ్డి S/o. కొండా రెడ్డి,
R/o డోర్ నెం:16-13-648, మాధవి సదన్,
వార్డునెం:34, వికాస్ నగర్ 5వలైను,
గుంటూరు సిటి & జిల్లా.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు వారి నుండి అనేక సార్లు దావా సమన్లు పంపించిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు Substitute Service ద్వారా మీ సమను/నోటీసు నిమిత్తం ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:15-12-2022 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ.గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనగలరు.లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది: 15-12-2022

కొల్లా శరత్ బాబు,
వాది తరపు అడ్వకేట్,
ఫ్లాట్ నెం:002, గ్రౌండ్ ఫ్లోర్,
కొమరనేనిగెలాక్సీ, యస్.వి.యన్.కాలనీ
7వ లైను, గుంటూరు,సెల్: 9441077420

NOTICE
IN THE COURT OF THE II ADDL. DIST.JUDGE:: GUNTUR
I.A.No.636/2019 & I.A.No:637/2019 in O.S No: 184 / 2013

Between:
Karanam Lakshmi Narasimha Rao & Others ... Petitioners/Plaintiffs

And

Pulivarthi Lakshmi & Others. ...Respondents/Defendants

To,
R-24/D-24: Shaik Asha Shaike,
W/o. Late Shaik Shamu Basha,
R/o.Door No: 7-17-316/14, Sri Nagar 7/7,
Guntur-522 002.

ఈ నెంబరులో డి-20 చనిపోవుట వలన వారి వారసులుగా R-24/D-24 అయిన మిమ్ములను పై దావాలో చేర్పించుటకు గాను పిటీషన్లు I.A.No:636/2019, 637/2019 లను దాఖలు చేసి పైకోర్టు నుండి అనేక సార్లు నోటీసులు పంపించినను మీరు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:05-12-2022 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకోగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:05-12-2022

డి.నారాయణ మూర్తి,
పిటీషనర్లు/వాదుల తరపు అడ్వకేట్,
గుంటూరు.

రైలు కిందపడి ఒకరి మృతి

మరొకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి- పొన్నూరు రూరల్

రైలుకింద కింద పడి ఒకరు మృతి చెందిన సంఘటన మంగళవారం నిడుబ్రోలు రైల్వే పట్టాలపై జరిగింది. పోలీసుల కధనం ప్రకారం వేర్వేరు సంఘటనల్లో తెల్లవారు జామున 50-60 ఏళ్ల మధ్యగల మృతదేహం గుర్తు పట్టని స్థితిలో ఉంది. మృతుడు తెల్లని పంచి; పసుపు రంగు టీషర్ట్ ధరించి ఉన్నాడని అన్నారు. మరో సంఘటనలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన చేత్రం అనే యువకుడకు రైలు ప్రయాణిస్తున్న సమయంలో క్రింద పడిపోయాడు. దీంతో తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. మెరుగైన చికిత్స కోసం అతనిని గుంటూరు ప్రభుత్వసుపత్రికు తరలించారాని తెలిపారు. ఈ రెండు సంఘటనలపై కేసు నమోదు చేశామని ఎస్ఐ పి. భాస్కర్ తెలిపారు.

బహిరంగ ప్రకటన
మహారాజ శ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ జడ్జి గారి కోర్టులో
ఐ.పి నెం: 44/2022

బిట్వీన్...
గద్వల లాల్. .... వాది.
మరియుజి
గజ్జల గోవిందరెడ్డి మరియు ఇతరులు.. ..... ప్రతివాదులు.

R1. గజ్జల గోవిందరెడ్డి s/o లక్ష్మీరెడ్డి, అలీభాయిపాలెం (v) పమిడిపాడు (P) నూజెండ (M) పల్నాడు(D) AP.
R2. గజ్జల చంద్రమ్మ w/o లక్ష్మీరెడ్డి, అలీభాయిపాలెం(v) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D)AP.
R3. గజ్జల రాఘవ రెడ్డి s/o పెద్ద గురవారెడ్డి (లేటు) అలీభాయిపాలెం (V) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D) AP.
R4. గజ్జల సత్యనారాయణ రెడ్డి s/o రాఘవ రెడ్డి,అలీభాయిపాలెం (V) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D) AP.
R5. ఆవుల వెంకట రెడ్డి s/o చిన్న వెంకటరెడ్డి (లేటు) సుధాకర్ నగర్ (V) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D) AP.
R6. గజ్జల వెంకట్రావు s/o సోమిరెడ్డి (లేట్), అలీభాయిపాలెం (V) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D) AP.
R7. గజ్జల రమణమ్మ w/o ఏడుకొండలు, అలీభాయిపాలెం (V) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D) AP.
R8. పుచ్చ రమణరెడ్డి s/o పెద్దవెంకటయ్య, అలీభాయిపాలెం (V) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D) AP.
R9. పుచ్చ నరసమ్మ w/o పెద్ద వెంకటయ్య అలీభాయిపాలెం (V) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D) AP.
R10. పెద్దింటి మారెడ్డి s/o రాజారెడ్డి (లేటు) అలీభాయిపాలెం (v) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D) AP.
R11. పెద్దింటి రాజారెడ్డి s/o మారెడ్డి అలీభాయిపాలెం (v) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D) AP.
R12. పెద్దింటి నాగలక్ష్మి w/o రాజారెడ్డి అలీభాయిపాలెం (V) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D) AP.
R13. తిరివీధి తిరుపతి రెడ్డి (మందుల కొట్టు తిరుపతి రెడ్డి) s/o రాజారెడ్డి అలీభాయిపాలెం (v) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D) AP.
R14. క్రాంతి చిన భాస్కరరావు s/o పెద్ద సుబ్బయ్య అలీభాయిపాలెం (v) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D) AP.
R15. ముత్తినేని పెద్దబ్బాయి @ పెద్దన్నచిన్న s/o బాలయ్య, జడ్డావారిపాలెం (V) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D) AP.
R16. గోగులపాటి ఆంజనేయులు s/o పేరయ్య జడ్డావారిపాలెం (v) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D) AP.
R17. గోగులపాటి అనూష w/o సుబ్బారావు జడ్డావారిపాలెం (v) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D) AP.
R18. సిరిసేలా పుల్లారావు s/o సుబ్బయ్య జడ్డావారిపాలెం (v) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D) AP.
R19. నాగభూషణం s/o సుబ్బయ్య జడ్డావారిపాలెం (v) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D) AP.
R20. వెంకటాద్రి, జడ్డావారిపాలెం (v) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D) AP.
R21. రేగుల యర్రయ్య s/o నాగయ్య జడ్డావారిపాలెం (v) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D) AP.
R22. నెల్లూరి పెద్దన్న s/o రామ సుబ్బయ్య, జడ్డావారిపాలెం (v) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D) AP.
R23. కాసుల రోశయ్య s/o కోటయ్య (లేటు) రవాణావారిపాలెం (కొత్తూరు) (v) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D) AP.
R24. కాసుల నాగయ్య s/o రోశయ్య (లేటు) రవాణావారిపాలెం (కొత్తూరు) (v) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D) AP.
R25. పటాపంతుల ఆంజనేయులు s/o వెంకట సుబ్బయ్య (లేటు) రవాణావారి పాలెం(కొత్తూరు) (v) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D) AP.
R26. పొలం బాలగురవయ్య s/o కోటయ్య (లేటు) రవాణావారిపాలెం (కొత్తూరు) (v) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D) AP.
R27. నారాళ చలమయ్య s/o కోటయ్య (లేటు) రవాణావారిపాలెం (కొత్తూరు) (v) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D) AP.
R28. నలి కొండలు s/o నన్నయ్య (లేటు) రవాణావారిపాలెం (కొత్తూరు) (v) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D) AP.
R29. నలి వెంకటేశ్వర్లు s/o నన్నయ్య (లేటు) రవాణావారిపాలెం (కొత్తూరు) (v) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D) AP.
R30. తోట గురవయ్య s/o బసవయ్య పమిడిపాడు (v) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D) AP.
R31. మేకల వెంకటేశ్వర్లు s/o రామ కోటయ్య, పమిడిపాడు (v) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D) AP.
R32. ఎస్.కె నాసరయ్య s/o పెద్ద నరసింహులు, అలీభాయిపాలెం (v) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D) AP.
R33. నెడమనూరి కాశిం s/o పెద్ద తంగెల్లు, అలీభాయిపాలెం (v) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D) AP.
R34. నెడమనూరి మస్తానమ్మ w/o చిన్న తంగెల్లు, అలీభాయిపాలెం (v) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D) AP.
R35. కంచర్ల సుబ్బులు w/o పేరయ్య (లేటు) అలీభాయిపాలెం (v) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D) AP.
R36. ఎస్.కె హిమాంసాబు s/o కాశిం (లేటు) అలీభాయిపాలెం (v) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D) AP.
R37. ఎస్.కె వలి s/o ఖాజా మస్తాన్ (లేటు) అలీభాయిపాలెం (v) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D) AP.
R38. ఎస్.కె ఇస్మాయిల్ s/o దస్తగిరి (లేటు) అలీభాయిపాలెం (v) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D) AP.
R39. ఎస్.కె సుభానమ్మ w/o దస్తగిరి (లేటు) అలీభాయిపాలెం (v) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D) AP.
R40. ఎస్.కె సైదాబి w/o సైదులు అలీభాయిపాలెం (v) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D) AP.
R41. గద్వాల శివమ్మ w/o లాలూ సాహెబ్ (లేటు) అలీభాయిపాలెం (v) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D) AP.
R42. గద్వాల లాలూ ఇబ్రహీం s/o ఖాజా మస్తాన్ (లేటు) అలీభాయిపాలెం (v) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D) AP.
R43. గంగవరపు నాగేశ్వరరావు s/o రామకోటయ్య అలీభాయిపాలెం (v) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D) AP.
R44.. గద్వాల ఖాసీంబీ D/o ఖాసిం (లేటు) అలీభాయిపాలెం (v) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D) AP.
R45. గోకనకొండ సుందరమ్మ w/o చిన్న కొటేశ్, అలీభాయిపాలెం (v) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D) AP.
R46. ముద్దం సాయిబాబా s/o పెద్ద కోటయ్య (లేటు) అలీభాయిపాలెం (v) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D) AP.
R47. ముద్దం రమేష్ s/o సాయిబాబా అలీభాయిపాలెం (v) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D) AP.
R48. ముద్దం కిట్టారావు s/o చిన్న కోటయ్య (లేటు) అలీభాయిపాలెం (v) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D) AP.
R49. ఎస్.కె సుభానమ్మ D/o చిన్న కోటయ్య (లేటు) అలీభాయిపాలెం (v) పమిడిపాడు (P) నూజెండ్ల (M) పల్నాడు (D) AP.
R50. జిత్తు మూర్తయ్య s/o బాల కోటయ్య, బయ్యారం (v) పెద్దారం (P) కురిచేడు (M) ప్రకాశం (D) AP.
R51.ఆకుమళ్ళ నాగుర్ s/o పెద్దమీరయ్య,నాగూర్ వలి సినిమా హాల్ దగ్గర చిలకలూరిపేట రోడ్డు నరసరావుపేట,పల్నాడు (D) AP.
R52. దూదేకుల చిన్న లాలూ s/o ఖాసీం త్రిపరాంతకం (V) త్రిపరాంతకం(P) త్రిపరాంతకం (M) ప్రకాశం (D)
R53. గద్వాల నాసరయ్య s/o పెద్ద హుస్సేన్, గణపవరం (V) యడ్లపాడు (P) గుంటూరు (D)
R54. పల్లపాటి దేవుడు @ భాగవతుడు, నూజెండ్ల (V)(P)(M) పల్నాడు (D)AP.

పై నెంబర్ పిటిషనర్ ను INSOLVENT గా డిక్లిర్ చేయించమని INSOLVENCY పిటిషన్ దాఖలు చేసి ఉన్నాడు. సదరు ఐపి పిటిషన్ గురించి ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల 30-12-2022 న ఉదయం 10:30 ని.లకు సదరు కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల నీ పరోక్షమందు ఎక్స్ పార్టీ చేసి తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియపరచడమైనది.

వాయిదా తేదీ. 30-12-2022

ఇట్లు

వాది తరపు -న్యాయవాది (వినుకొండ)

Advocate Narendra Reddy Avula
High court code (22984) AP/3748/2018.
B.Tech, B.B.A., LLB.,LLM.,M (Psy),.CS (Executive).
C/o . 'Lawyer's ADDA (Law-Firm)".
info@lawyersadda.in www.lawyersadda.in
#D.No 1-252, Sudhakar Nagar Village, Pamidipadu (P) Nuzendla Mandal, Palanadu District, Andhra Pradesh (State) PIN. 522660.
Cell.No. 7893919191, 8374919191, 8184919191.

రీసర్వేకు ఇంజినీరింగ్ చదివిన ఉద్యోగులు

- గుర్తించాలని కలెక్టర్ ఆదేశం
- ప్రతి నివారం ప్రజాకోర్టు నిర్వహించాలని సూచన

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

అధికారులతో సమీక్షలో మాట్లాడుతున్న పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్

ఉద్యోగుల్లో ఇంజినీరింగ్ పట్టా ఉన్నవారిని భూముల రీసర్వేలో ఉపయోగించుకోవాలని అధికారులకు పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ సూచించారు. ఈ మేరకు మంగళవారం మండల అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. భూముల రీ సర్వే జరుగుతున్న గ్రామాల్లోని ఇంజనీరింగ్ పాసైన ఫంక్షనల్ అసిస్టెంట్లు, పంచాయతీ సెక్రటరీలు, వార్డ్ అసిస్టెంట్లను గుర్తించి వారి సేవలను భూములు రీ సర్వేకు వినియోగించుకోవాలని, వారికి శిక్షణిచ్చి త్వరితగతిన రీసర్వే పనులను పూర్తి చేయాలని చెప్పారు. ఇందుకుగాను ఇంజినీరింగ్ ఉత్తీర్ణులైన వారి జాబితాను సంబంధిత రెవిన్యూ డివిజన్ అధికారికి అందించాలన్నారు. ఇదే సమయంలో రోజువారీ పనులు దెబ్బతిన్నకుండా చూడాలన్నారు. తహశీల్దార్లు వీలైనంత వరకు క్షేత్రస్థాయిలో రీసర్వేను పరిశీలించాలని, సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులతో ఎప్పటికప్పుడు గ్రామ సభలు నిర్వహించి పనులను వివరించాలని ఆదేశించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాల్లో వివిధ పనులకు అనుమతులు లభించినా ఆ పనులింకా కార్యరూపం దాల్చలేదని, వెంటనే ప్రారంభమయ్యేలా చూడాలని చెప్పారు. 'స్పందన' కార్యక్రమంలో ఎక్కువగా సివిల్ వివాదాల సమస్యలు వస్తున్నాయని, వాటిని పరిష్కరించేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని, నిర్దిష్ట విచారణ అనంతరం ఇరుపక్షాలతో ప్రతి శనివారం ప్రజాకోర్టు నిర్వహించి సమస్యలను పరిష్కరిచాలని సూచించారు. ఏ ఒక పక్షానికో మేలు చేకూరేలా కాకుండా ప్రాథమిక ఆధారాలను దృష్టిలో పెట్టుకుని న్యాయం చేయాలని అన్నారు. ఈ నివేదికనూ ఎప్పటికప్పుడు తమకు అందించాలన్నారు. రానున్న రోజుల్లో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలకు ప్రాధాన్యం పెరగనుందని, భూములు కేటాయింపు ఇంకా పూర్తి కాకుంటే వెంటనే కేటాయించాలని కోరారు. సమావేశంలో జెసి శ్యాంప్రసాద్, డిఎస్‌డిఒ మహాలక్ష్మి, ల్యాండ్ రికార్డ్స్ అధికారి నాగశేకర్, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఓబుల నాయుడు, ఏవో అనిల్, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

ర్యాలీలో విద్యార్థినులు, మహిళలు, అధికారులు

మహిళల పట్ల వివక్ష వద్దు

ప్రజాశక్తి - ముప్పాళ్ల

మహిళల పట్ల వివక్ష తగదని నినదిస్తూ మండల కేంద్రమైన ముప్పాళ్లలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, వెలుగు ఆధ్వర్యంలో మంగళవారం జెండర్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక జెడ్‌పి పాఠశాల నుండి మండల పరిషత్ కార్యాలయం వదరకూ విద్యార్థినులు, మహిళలు, అధికారులు ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఎపిఎం బాలస్వామి మాట్లాడుతూ మహిళల పట్ల గౌరవ, మర్యాదలతో మెలగాలన్నారు. జెడ్‌పి పాఠశాల హెచ్‌ఎం పార్వతి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తేనే దేశాభ్యున్నతి సాధ్యమని చెప్పారు. తమ హక్కుల పట్ల మహిళలు అవగాహన కలిగి ఉండాలన్నారు. ర్యాలీలో వెలుగు కార్యాలయ సిబ్బంది, యానిమేటర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ర్యాలీలో విద్యార్థినులు, మహిళలు, అధికారులు

రీ సర్వేపై జెసి పరిశీలన

ప్రజాశక్తి - నాదెండ్ల

తహశీల్దార్ కార్యాలయాన్ని పల్నాడు జిల్లా జెసి శ్యాం ప్రసాద్, ఆర్‌డిఒ శేషిరెడ్డి మంగళవారం సందర్శించారు. చిరుమామిళ్ల, సంకురాత్రిపాడు, చందవరం, కనపర్రు గ్రామాల్లో భూముల రీసర్వే, పట్టాల పంపిణీపై రికార్డులను పరిశీలించారు. జాయింటు పట్టాదారులను, భూ వ్యత్యాస అంశాలపై వచ్చే రైతుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. చిరుమామిళ్లలో భూములను పరిశీలించారు.

'సంక్షేమ పథకాలతో ఆర్థిక భరోసా'

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సంక్షేమ పథకాల ద్వారా బడుగు, బలహీన వర్గాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. మండలంలోని కంకణాలపల్లిలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించగా మంత్రి రాంబాబు పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నవరత్నాలు ద్వారా గ్రామంలో 2962 మందికి రూ.17.05 కోట్ల లబ్ధి చేకూర్చామని చెప్పారు. అభివద్ధి పనులకు రూ.2.87కోట్లు నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. స్థానికులు పలు సమస్యలను ప్రస్తావించగా వాటి పరిష్కారానికి అధికారులను మంత్రి ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిపి యలవర్తిపాటి జైబున్ బీ, ఎంపిటిసి నిత్య ప్రియదర్శిని, వైసిపి మండల కన్వీనర్ ఆర్.పురుషోత్తం, నాయకులు జి.సుబ్బారావు. రవి, అధికారులు పాల్గొన్నారు.

లక్నో సిబ్బందికి ఈపూరులో అవగాహన

ప్రజాశక్తి-ఈపూరు

మాట్లాడుతున్న నాబార్డు ప్రతినిధులు

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (పిఎసిఎస్) అభివృద్ధిపై నాబార్డ్ ఆధ్వర్యంలో లక్నోకు చెందిన బ్యాంకర్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ (బర్డ్) సిబ్బందికి మండల కేంద్రమైన ఈపూరు పిఎసిఎస్‌లో మంగళవారం అవగాహన కల్పించారు. లక్నో నాబార్డు డిజిఎంలు అనుకంపా ఝా, ప్రశాంత్ దుబే పర్యవేక్షణలో సిబ్బందికి ఈపూరు పిఎసిఎస్ సిఇఒ పి.కోటేశ్వరరావు పిఎసియస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హెచ్‌పి పెట్రోల్ బంక్, గోదాముల నిర్మాణం, ఎరువులు, పురుగు మందుల వ్యాపార స్థాపన అంశాలను వివరించారు. ఈ సందర్భంగా విలేకర్లతో ప్రశాంత్ దూబె మాట్లాడారు. పిఎసిఎస్‌ల అభివృద్ధి వల్ల గ్రామీణ ప్రాంత రైతులకు ఏ విధమైన సేవలు అందుతున్నాయో పరిశీలిస్తున్నట్లు చెప్పారు. పిఎసిఎస్‌ల అభివృద్ధికి సహకరించిన గుంటూరు జిల్లా నాబార్డ్ డిడిఎం కె.ఆర్.డి కార్తీక్‌ను పిఎసిఎస్ చైర్ పర్సన్ బొల్లా వెంకటరాధాకృష్ణ సన్మానించారు. కార్యక్రమంలో కృష్ణాజిల్లా నాబార్డ్ డీడీఎం కృష్ణ, గుంటూరు జిల్లా జిడిసిసి బ్యాంక్ జిఎం భాను, డిజిఎం ఫణి, వివిధ రాష్ట్రాలకు చెందిన బర్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

స్కీం వర్కర్లపై పెరిగిన వేధింపులు

ప్రజాశక్తి - పిడుగురాళ్ల

మాట్లాడుతున్న డి.శివకుమారి

వైసిపి అధికారంలోకి వచ్చాక స్కీమ్ వర్కర్లపై వేధింపులు ఎక్కువయ్యాయని శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ డి.శివకుమారి విమర్శించారు. సిఐటియు మాచవరం మండల మహాసభ మాచవరంలోని షాదీఖానాలో మంగళవారం నిర్వహించారు. సభకు వి.రవి అధ్యక్షత వహించగా శివకుమారి మాట్లాడుతూ బ్రిటీష్ కాలంలోనే కార్మికులు పోరాడి హక్కులు సాధించుకున్నారని, అయితే వాటిని కాలరాసేలా కేంద్రలోని మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్‌లను తెచ్చిందని అన్నారు. కార్మికుల హక్కులపై జరుగుతున్న దాడులను తిప్పికొట్టాలని, కనీస వేతనాలు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఇందుకు పోరాటమే మార్గమన్నారు. ఇందులో భాగంగా 18, 19 తేదీల్లో సిఐటియు పల్నాడు జిల్లా మహాసభలు వినుకొండలో జరుగుతాయని, అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దుర్గాభవాని, కార్యదర్శిగా వేమవరపు రవితోపాటు తొమ్మిది మందితో కమిటీని ఎన్నుకున్నారు. నాయకులు టి.శ్రీనివాసరావు, షేక్ లాల్ అహ్మద్ పాల్గొన్నారు.

సకల వ్యాధులకు మూలం బీపీ, షుగర్

- మాక్స్‌కేర్ సాయి తిరుమల హాస్పిటల్ ఛైర్మన్ డాక్టర్ యనమదల వెంకట్రామయ్య
- ఇక్కుర్రులో ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి - నరసరావుపేట

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ గౌతం

గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో తమ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని మాక్స్‌కేర్ సాయి తిరుమల హాస్పిటల్ ఛైర్మన్ డాక్టర్ యనమదల వెంకట్రామయ్య అన్నారు. మండలంలోని ఇక్కుర్రులో ఉచిత మెగా వైద్యశిబిరం మంగళవారం నిర్వహించారు. శిబిరంలో ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరాలజీ నిపుణులు డాక్టర్ మన్నె గౌతమ్, జనరల్ వైద్య నిపుణులు డాక్టర్ ఎం.శంకర్ పాల్గొని 150 మందికి పైగా గ్రామస్తులకు బిపి, షుగర్, గ్యాస్ట్రబుల్ తదితర వ్యాధులకు వైద్య పరీక్షలు చేశారు. ఉచితంగా మందులనూ అందించారు. హాస్పిటల్ ఛైర్మన్ వెంకట్రామయ్య మాట్లాడుతూ సకల వ్యాధులకు బిపి, షుగర్ వ్యాధులు మూలమని, ఆయా వ్యాధుల పట్ల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వై.శివప్రదీప్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో అన్ని గ్రామాల్లోనూ వైద్య శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. తమ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించే వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ పేరుబోయిన రామయ్య, ఉప సర్పంచ్ యంపరాల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కొల్లి వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక

ప్రజాశక్తి-మాచర్ల

స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద 14, 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపిడిఒ సురేష్ విజయ్ కుమార్ అధ్యక్షత వహించారు. మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లో 2020-2021, 2021-2022 ఆర్థిక సంవత్సరాల్లో ఉపాధి హామీ కింద చేసిన పనులు, పంచాయతీ రాజ్ శాఖ చేపట్టిన పనులు, ఆర్‌డబ్ల్యూఎస్, గృహ నిర్మాణం, అటవీశాఖ పనులపై ఈనెల 14వ తేదీ నుండి 28 తేదీ వరకు గ్రామస్థాయిలో తనిఖీ నిర్వహించారు. అన్ని రకాల పనులకు రూ.20 కోట్ల 92 లక్షల 10 వేల 901 ఖర్చుయినట్లు నిర్ధారించారు. వీటిపై మండల స్థాయి సమావేశంలో వివరించారు. కార్యక్రమంలో డ్వామా పీడీ జి.జోసఫ్ కుమార్, ఎంపిపి బి.శ్రీనివాసరావు, జెడ్‌పిటిసి ఎం.స్వామి, షోషల్ ఆడిట్ ఎస్‌ఆర్‌పి పున్నమా నాయుడు, ఎంపిఒలు, సర్పంచ్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులు

దశాబ్దాలు గడిచినా తీరు మారని బతుకు చిత్రం

చెరువు కట్టే ఆవాసం - గుర్తింపు నోచుకోని ఎస్టీ కుటుంబాలు - కలెక్టర్ పట్టించుకోవాలని పేదల వినతి

కాకుమాను గ్రామంలో చెరువు కట్టమీద నివాసం ఉంటున్న నిరుపేద ఎస్టీ కుటుంబాలు

ప్రజాశక్తి -పెదనందిపాడు

దాదాపు నాలుగు దశాబ్ధాలుగా చెరువుకట్టమీదే ఆవాసముంటున్న ఎస్టీ సామాజిక తరగతి నిరుపేదలకు నేటికీ ఒక్క గుర్తింపు కార్డు దక్కలేదు. పాలకులు మారినా మా బతుకుల తీరు మారలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మండలంలోని కాకుమాను గ్రామం కొండపాటూరు వెళ్లే రోడ్డు దగ్గర చెరువు కట్టమీద గత 40 సంవత్సరాలుగా నిరుపేద, ఎస్టీ సామాజిక తరగతికి చెందిన సుమారు 30 కుటుంబాల వారు నివసిస్తున్నారు. వీరికి ఇంతవరకు ఆధార్, రేషన్, ఓటు గుర్తింపు, మరే ఇతర ప్రభుత్వ గుర్తింపు కార్డులు లేవని తెలిపారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా తమ సమస్యలను ఎవరూ పట్టించుకోవడంలేదన్నారు. గతంలో ఆరు నెలల క్రితం ఇంటింటికి సిపిఎం కార్యక్రమంలో వీరి సమస్య వెలుగు చూసింది. సిపిఎం నాయకులు వీరి సమస్యను పరిష్కరించాలని మండల తహసిల్దార్ కు, తర్వాత జిల్లా కలెక్టర్ దష్టికి తీసుకు వెళ్లారని, జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఈ సమస్యను పరిష్కరించాలని వారి సమక్షంలోనే అధికారులకు సూచించారని చెప్పారు. కానీ ఇప్పటివరకు ఏ అధికారి మా వద్దకు రాలేదు. మాకు కార్డులు ఇవ్వలేదని, కనీసం రేషన్ కార్డు, ఆధార్ కార్డు అన్నా ఇప్పించాలని వారు జిల్లా కలెక్టర్‌ను వేడుకుంటున్నారు.

తహశీల్దార్ వివరణ

ఈ విషయంపై మండల తహసిల్దార్ జె ప్రసాద్ రావు ను ప్రజాశక్తి సంప్రదించగా పంచాయతీ వాళ్ల డోర్ నెంబర్లు ఇస్తామని తెలిపారన్నారు. డోర్ నెంబర్లు వచ్చిన వెంటనే వారు ఆధార్‌కు అప్లై చేసుకోవాలని, అనంతరం రైస్ కార్డుకు అప్లికేషన్ పెట్టించి తర్వాత ప్రభుత్వ పథకాలు వారికి అమలు అయ్యేలా చూస్తామని తెలిపారు.

వ్యకాస రాష్ట్ర మహాసభ జయప్రదం చేయండి

విస్తృత సమావేశంలో పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు

జంగారెడ్డిగూడెంలో 8, 9, 10 తేదీల్లో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 29వ మహాసభలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక బ్రాడీపేటలోని సంఘ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు జెట్టి బాలరాజు అధ్యక్షతన నిర్వహించిన జిల్లా విస్తృత సమావేశంలో మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈమని అప్పారావు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన జంగారెడ్డిగూడెంలో సంఘం రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు తీరుతెన్నులు, రాష్ట్రంలో భూ సమస్యలపైన మహాసభల్లో విస్తతంగా చర్చించి భవిష్యత్తు పోరాటాలకు ప్రణాళిక సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. మహాసభల నేపథ్యంలో 5, 6 తేదీల్లో జిల్లా వ్యాప్తంగా జండా ఆవిష్కరణలు చేయాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పేద ప్రజలకు ఉపయోగపడుతున్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తుందని విమర్శించారు. వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనాలు అమలు కావట్లేదన్నారు. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో వ్యవసాయ కార్మికులకు కనీస కూలిరేట్లు పెంచాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో లేబర్ అధికారుల ద్వారా కనీస వేతనాలపై అవగాహన కలిగే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక మహిళ కన్వీనింగ్ కమిటీ జిల్లా కన్వీనర్ బి. కోటేశ్వరి నాయకులు అజయ్, కాటమరాజు, దుర్గారావు అరుణ, వెంకటరమణ, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బైర గాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

సచివాలాయ వ్యవస్థ ద్వారా గ్రామకంఠాల రీ సర్వే

కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ జెసి అలోక్ ప్రేమ్‌నగర్

ప్రజాశక్తి - దుగ్గిరాలు

రాష్ట్రంలో గ్రామ కంఠాలు (ఆబాది) రీ సర్వే ఇతర రాష్ట్రాల కంటే వేగవంతంగా, ఖచ్చితంగా నిర్వహించడానికి గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారానే సాధ్యమవుతుందని కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ జాయింట్ సెక్రటరీ అలోక్ ప్రేమ నగర్ తెలిపారు. మంగళవారం దుగ్గిరాల మండలం చింతలపూడి గ్రామ సచివాలయం వద్ద జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష ద్వారా గ్రామ కంఠాల రీ సర్వేను అలోక్ ప్రేమ నగర్ పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి. రాజ కుమారి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ పాల్గొన్నారు. గ్రామంలో రీ సర్వేలో భాగంగా గ్రామ కంఠాలు సర్వే చేసిన విధానాన్ని ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, భూరక్ష నోడల్ అధికారి శ్రీనివాస్ కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ జాయింట్ సెక్రటరీ అలోక్ ప్రేమ నగర్‌కు వివరించారు. ఈ సందర్భంగా అలోక్ ప్రేమ నగర్ గ్రామ సచివాలయంలోని ఉద్యోగులు రోజు వారీగా ప్రజలకు అందించే సేవల గురించి, గ్రామంలో నిర్వహించే విధుల గురించి తెలుసుకున్నారు. రీ సర్వే ప్రక్రియ మొత్తం ఎక్కడ నుంచి అయినా ప్రజలు ఆన్లైన్ లో పరిశీలించుకునేలా ప్రత్యేక వెబ్ సైట్ లోకి అప్ లోడ్ చేయాలని ఆయన సూచించారు. రీ సర్వేలో గ్రామ కంఠాల పూర్తి చిత్రాలు అందుబాటులోకి రావడం వలన ప్రభుత్వ ఖాళీ స్థలాలు, రహదారులు, ఇతర మౌళిక సదుపాయాల వివరాలు, ఇళ్ళ స్థితిగతులు తెలుసుకోవచ్చని, పారదర్శకంగా ఇంటి పన్నులు విధించే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. దేశ వ్యాప్తంగా అన్ని గ్రామ కంఠాలు రీ సర్వే జరుగుతుందని, రాష్ట్రంలో మాత్రం గ్రామ కంఠాలతో పాటు, పంట పొలాలు కూడా రీ సర్వే చేస్తున్నారన్నారు. గ్రామంలో జరిగిన రీ సర్వే ప్రక్రియను పూర్తి స్థాయిలో పరిశీలించడం జరిగిందని, అన్ని ప్రక్రియలు సక్రమంగా కొనసాగు తున్నాయన్నారు. గ్రామ కంఠాల్లో నివసించే వారికి రీ సర్వే ప్రక్రియ పూర్తి అయిన తరువాత క్యూ ఆర్ కోడ్‌తో కూడిన ఇంటి హక్కు పత్రాలను అందించడం జరుగు తుందని, దీని ద్వారా బ్యాంకుల రుణాలకు, విక్రయాలకు సులభతరంగా ఉంటు ందన్నారు.

సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ జాయింట్ సెక్రటరీ అలోక్ ప్రేమ్‌నగర్

వర్సిటీలో అధ్యాపకులకు ముగిసిన శిక్షణ

ప్రజాశక్తి - ఏఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో గత రెండు రోజుల నుంచి జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి - బిసిడీఈ - కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్ట్ ముగింపు సభ మంగళవారం వేణుగోపాల్ రెడ్డి సెమినార్ హాల్లో జరిగింది. వివిధ విశ్వవిద్యాలయాలు మరియు వివిధ కళాశాలల నుంచి ట్రైనింగ్ ప్రోగ్రామ్‌కు వచ్చిన అధ్యాపకులు ఈ రెండు రోజులు తాము నేర్చుకున్న విషయపరిజ్ఞానాన్ని తోటి వారితో పంచుకున్నారు. ముగింపు సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రెక్టార్ పి. వరప్రసాద్ మూర్తి మాట్లాడుతూ సమాజ సేవ విద్యార్థుల వల్లనే మెరుగ్గా జరుగుతుందని, విద్యార్థులు తలుచుకుంటే దేశం ప్రగతి పథంలోకి వెళ్ళటం ఖాయమని అన్నారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ, కోఆర్డినేటర్ ప్రొఫెసర్ సునీత, బిసిడిఇ స్టేట్ సెక్రటరీ మరియు సీఈవో ప్రొఫెసర్ దేవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కోర్టు తీర్పులకు వక్రభాష్యం తగదు

ప్రజాశక్తి - తుళ్లూరు

కోర్టు తీర్పు లకు మంత్రులు, ఎమ్మెల్యేలు వక్రభాష్యం చెబుతున్నారని రాజధాని రైతులు మండిపడ్డారు. రాష్ట్ర ఏకైక రాజధానిగా అమరావతిని కొనసాగించా లంటూ రైతులు, మహిళలు చేస్తున్న దీక్షలు మంగళవారంతో 1087 వ రోజుకు చేరాయి.నెక్కల్లు ,తుళ్లూరు, వెలగపూడి, వెంకట పాలెం, తుళ్లూరు తదితర గ్రామాల్లో దీక్షలు సాగాయి.

పెదపరిమి దీక్షా శిబిరంలో కృష్ణ సంస్మరణ సభ

సినీ హీరో ఘట్టమనేని కృష్ణ సంస్మరణ సభ పెదపరిమి రైతు దీక్షా శిబిరంలో నిర్వహించారు. కృష్ణ చిత్ర పటానికి రైతులు మాజీ ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, పోతుల బాల కోటయ్య, నూతల పాటి రామారావు, పుట్టి రామచంద్రరావు, కర్నాటి శ్రీనివాసరావు, పువ్వాడ సుధాకర రావు, అత్తిపట్ల బాలయ్య, ధనేకుల సుబ్బారావు, పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రగతి నగర్‌లో ఐద్వా ఆధ్వర్యంలో

మహిళలపై హింసా వ్యతిరేక ర్యాలీ

ప్రజాశక్తి-గుంటూరు

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మహిళలు, బాలలపై హింసను వ్యతిరేకిస్తూ మంగళవారం స్థానిక ప్రగతి నగర్‌లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఇన్నర్ రింగు రోడ్డులోని ప్రగతి నగర్ నుండి గాంధీ బొమ్మ వరకూ ఈ ర్యాలీ సాగింది. మహిళలపై లైంగిక వేధింపులు ఆపాలని, మద్యాన్ని నియంత్రించాలని, చిన్న పిల్లలపై, మహిళలపై అత్యాచారాలు అరికట్టాలని నినాదాలు చేశారు. ర్యాలీ అనంతరం ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కె.పద్మ, నగర అధ్యక్షురాలు జి.రమణ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ ర్యాలీలో ప్రగతి నగర్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఫాతిమా, నాగలక్ష్మి, నాయకులు సుహాసిని, ఓబులేశ్వరి, సులోచన, బేగం, దుర్గ పాల్గొన్నారు.

విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పరిశీలిస్తున్న ఖాసిం, ఎంఇఒ

ఉర్దూ పాఠశాలలో డిఐ ఖాసిం తనిఖీ

ప్రజాశక్తి-కాకుమాను

మండలంలోని పలు గ్రామాల్లో ఉర్దూ పాఠశాలలను ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి ఎండి.ఖాసిం మంగళవారం సందర్శించారు. లింగంగుంటపాలెం, కొమ్మూరు, కాకుమాను, రేటూరులో పాఠశాలలను మండల విద్యాశాఖాధికారి కె.ఎఫ్.కెనడీతో కలిసి పరిశీలించారు.పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉర్దూ భాషతో ఉజ్వల భవిష్యత్తు ఉందని, ఉర్దూ మాధ్యమంలోనే బోధించాలని, విద్యార్థులు ఉర్దూ మాధ్యమంలో చదివే విధంగా తల్లిదండ్రులను, విద్యార్థులను ప్రోత్సహించి ఉర్దూ పాఠశాలలను బలోపేతం చేయాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అమ్మబడి, నాడు-నేడు, జగనన్న గోరుముద్ద వంటి పథకాలను సమర్ధవంతంగా అమలు చేయాలన్నారు. నో బ్యాగ్ డే సందర్భంగా పాఠశాల విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాలలో కాస్ట్ - నో కాస్ట్ నమూనాలను ఆసక్తిగా పరిశీలించారు. ఉర్దూ పాఠశాలల అభివద్ధిలో ఎంఇఒ సహకారం అభినందనీయమని అన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై రేపు వినతులు

డిమాండ్స్ డే సందర్భంగా తహశీల్దార్ కార్యాలయాల్లో అందించనున్న కార్మికులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

డిమాండ్స్ డే సందర్భంగా గురువారం పల్నాడు జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులంతా తమ తమ సమస్యల పరిష్కారానికి తహశీల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రాలు ఇవ్వాలని భవన నిర్మాణ కార్మిక సంఘ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు అవ్వారు ప్రసాదరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానిక సంఘ కార్యాలయంలో మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని రద్దు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోందని, భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ద్వారా అమలవుతున్న పథకాలను నిలిపేయాలని ఉత్తర్వులిచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో వేలాది క్లైములు, మంజూరైన నగదు చెల్లించకుండా ఆపేసిందన్నారుర. బోర్డును, పథకాలను పునరుద్ధరించడంతోపాటు ఇతర రాష్ట్రాల్లో మాదిరి పెన్షన్, స్కాలర్‌షిప్‌లు, గృహ నిర్మాణాలకు లోన్లు, ఇతర పథకాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సహజ మరణానికి 50 ఏళ్లలోపైతే బీమా వర్తిస్తుందని, ఆపైన వయస్సు ఉండి సహజ మరణం చెందిన వారికి అంత్యక్రియలకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోవడం సరికాదని అన్నారు. కుటుంబంలో పని చేసేవారు ఎంతమంది ఉన్నప్పటికీ ఒక్కరికే బీమా వర్తిస్తుందనడం అన్యాయమన్నారు. రూ.110 చెల్లించి కార్మికులుగా నమోదు చేసుకున్నా గుర్తింపు కార్డు ఇవ్వడం లేదని విమర్శించారు. కార్మికులు పనిముట్లు కొనుగోలుకు సబ్సిడీ ఇవ్వాలన్నారు. మహిళా కార్మికులకు ప్రసవ సందర్భంలో రూ.20-50 వేల వరకు ఖర్చవుతోందని, వారికి సహాయం అందడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. కరోనా కాలంలో భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు పథకాలకు దరఖాస్తులు చేసుకునేందుకు కార్మికులు అధికారులకు వద్దకెళ్తే కనీసం దరఖాస్తులే తీసుకోలేదని, వాటిని ఇప్పుడైనా తీసుకుని పరిష్కరించాలని కోరారు. సంక్షేమ బోర్డులోని రూ.450 కోట్లను పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు మళ్లించారని, వీటిని వెంటనే

తిరిగివ్వాలని కోరారు. ఈ అంశాలపై చేపట్టిన పోరాటాల్లో కార్మికులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.ఆదంషా, జి.సాల్మన్‌రాజు పాల్గొన్నారు.

సిఎంకు జ్ఞాపికను అందిస్తున్న ఎంపిపి దంపతులు

ముఖ్యమంత్రిని కలిసిన ఎంపిపి

ప్రజాశక్తి - ముప్పాళ్ల

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని తాడేపల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ముప్పాళ్ల ఎంపిపి పద్మావతి, ఆమె భర్త ఎంజెఎం రామలింగారెడ్డి మంగళవారం రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబుతో కలసి మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రికి జ్ఞాపికను అందించారు.

అంజనేయులు చౌదరిని పరామర్శిస్తున్న సిపిఎం నాయకులు

ఆంజనేయులు చౌదరికి సిపిఎం నాయకుల పరామర్శ

ప్రజాశక్తి - నరసరావుపేట

పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది, టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లాకోర్టు మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పంగులూరి ఆంజనేయులు చౌదరి భార్య సుజన (69) సోమవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఆంజనేయుల చౌదరిని సిపిఎం నాయకులు కె.రామారావు, డి.శివకుమారి, సిలార్ మసూద్ మంగళవారం పరామర్శించారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నాగేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న వైవి ఆంజనేయులు

టిడిపి ముప్పాళ్ల మండల అధ్యక్షునిగా బత్తుల నాగేశ్వరరావు

ప్రజాశక్తి - ముప్పాళ్ల

టిడిపి మండల అధ్యక్షునిగా ఇరుకుపాలేనికి చెందిన సీనియర్ నాయకులు బత్తుల నాగేశ్వరరావు ఎంపికయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు నుండి ఉత్తర్వులు అందుకున్నారు. ముప్పాళ్ల మండల క్లస్టర్ ఇన్‌ఛార్జిలుగా రావిపాటి దేవేంద్రరావు, కామేపల్లి శ్రీనివాసరావు ఎంపికయ్యారు. వీరిని మాజీ ఎమ్మెల్యే వైవి ఆంజనేయులు అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ తన ఎంపికపై అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభ్యున్నతికి, విజయాలకు కృషి చేస్తానని, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. ఎం.చంద్రశేఖర్, జి.నరేంద్ర పాల్గొన్నారు

ఆస్తులు అప్పగించాలని ర్యాలీ

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలో అన్యాక్రాంతమవుతున్న క్రైస్తవ ఆస్తులను కాపాడాలని కోరుతూ క్రైస్తవ ఆస్తుల పరిరక్షణ అభివృద్ధి కమిటీ సమితి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు, ఇమ్మానియేలు బాప్టిస్టు చర్చి సంఘ పెద్దలు మంగళవారం ప్రదర్శన చేపట్టారు. సంఘ అధ్యక్షులు బేతం శ్యామ్‌ప్రసాద్ మాట్లాడుతూ అమెరికన్ బాప్టిస్టు ఫారెన్ మిషన్ సొసైటీ ఆస్తులు పట్టణ ప్రధాన కూడళ్లలో ఉన్నాయని, ఎబిఎం పాఠశాల స్థలాన్ని కొందరు అమ్ముకోవడంతో 70 ఏళ్లకిందట ప్రారంభమైన ఆ పాఠశాల మూతబడిందని అన్నారు. మరికొన్ని ఆస్తులకు నకిలీ పత్రాలు సృష్టించి అక్రమార్కులు అమ్ముకున్నారని, ఉమెన్స్ బంగళా, ఎబిఎం స్కూల్, హెల్త్ సెంటర్‌లకు సంబంధించిన స్థలాలను రియల్‌ఎస్టేట్ మాఫియాకు కబ్జాదార్లు అమ్మారని ఆరోపించారు. మరికొన్నిచోట్ల అక్రమ నిర్మాణాలు చేపట్టారన్నారు. వీటన్నింటినీ ఇమ్మానుయేలు తెలుగు బాప్టిస్ట్ చర్చికి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఇందుకు కారణమైన చిలకల జాన్ సుందర్రావు, గోరంట్ల వాసుదేవమూర్తి, అతని అనుచరులను అరెస్టు చేయాలన్నారు. ప్రదర్శనలో సంఘ కార్యదర్శి పి.ఫిలిప్, గాబ్రెల్ మోజెస్, సిహెచ్.రామయ్య, జి.ఆసి వరప్రసాద్, ప్రేమ్‌నాథ్, ప్రకాష్, పి.ప్రసాద్, బి.గాబ్రియల్, జి.స్వోనోము పాల్గొన్నారు.

తీర్మానాన్ని ఎందుకు అమలు చేయరు? : సిపిఎం

ప్రజాశక్తి - అమరావతి

మండల కేంద్రమైన అమరావతిలో ఫ్లెక్సీలు, బ్యానర్లు, కటౌట్లు ఏర్పాటు చేయాలంటే పంచాయతీ అనుమతి తీసుకోవాలనే తీర్మానాన్ని ఎందుకు అమలు చేయడం లేదని సిపిఎం మండల కార్యదర్శి బి.సూరిబాబు ప్రశ్నించారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన జారీ చేశారు. ఫ్లెక్సీలపై గతేడాది నవంబర్ 15వ తేదీన పంచాయతీ తీర్మానాన్ని ఆమోదించిందని, ఇది జరిగి ఏడాదైనా పాలవకర్గం, అధికారులు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా అమలు చేయాలని కోరారు.

కొండల్లో, గుట్టల్లో స్థలాలిచ్చి మోసం : టిడిపి

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలోని 5 వేల మంది పేదలకు కొండల్లో, గుట్టల్లో సెంటు స్థలం ఇప్పించిన ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తీవ్రంగా మోసం చేశారని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు విమర్శించారు. పట్టణంలోని 16 వార్డుల్లో నిర్వహించిన 'బాదుడే బాదుడు'లో జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పథకాల పేరుతో రూపాయి ఇస్తున్న ప్రభుత్వం ధరలు, పన్నులు, బిల్లులు పెంచి ప్రజల నుండి రూ.100 వసూలు చేస్తోందని విమర్శించారు. గ్రామాలు, పట్టనాల్లో అభివృద్ధి లేదని, పట్టణంలోని 32 వార్డుల అభివద్ధికి ఖర్చు చేయాల్సిన నిధులను ఎమ్మెల్యే గిరి ప్రదర్శన రోడ్డుకు తరలించారని అన్నారు. దీని ద్వారా కొండచిట్టు భూములు కొనుగోలు చేసి వాటి విలువలు పెంచుకుంటున్నారని ఆరోపించారు.

ప్రచారంలో కరపత్రాలిస్తున్న జీవీ ఆంజనేయులు

అనధికార చర్యలకు పాల్పడుతూ అనేక మందికి అన్యాయం చేస్తున్నారని, అసత్యాలను నిజం చేయాలనుకుంటున్నారని దుయ్యబట్టారు. పొలిటికల్ రియల్ ఎస్టేట్ చేస్తూ వందల కోట్లు వెనకేసుకున్న ఎమ్మెల్యే అవినీతిని ప్రజలే బహిర్గతం చేస్తారన్నారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు పీవీ సురేష్‌బాబు, నాయకులు షమీం ఖాన్, పి.పూర్ణచంద్రరావు, జానీబాషా, ఫరీద్, కరిముల్లా పాల్గొన్నారు.

సమస్యలపై ప్రజల్లోకి వెళ్లాలి

ప్రజాశక్తి - బెల్లంకొండ

టిడిపి మండల విస్తృత సమావేశం మండలంలోని మన్నె సుల్తాన్‌పాలెంలో బుధవారం నిర్వహించారు. టెలీకాన్ఫరెన్స్ ద్వారా మాజీ ఎమ్మెల్యే కె.శ్రీధర్ మాట్లాడారు. టిడిపి కార్యకర్తలపై దాడులు, కేసులు, వచ్చే ఎన్నికలకు సిద్ధమవ్వాల్సిన పద్ధతులపై మాట్లాడారు. నియోజకవర్గం నదీపరివాహక ప్రాంతమైనా ఇక్కడి వారికి ఇసుక దక్కడం లేదని, వైసిపి ప్రభుత్వం ఇసుకను వ్యాపారం చేసి వందల కోట్లు దండుకుంటోందని ఆరోపించారు. నకిలీ పత్తి విత్తనాలతో రైతులు నష్టపోయినా పట్టించుకోవడం లేదని, ప్రజల సమస్యలను స్థానిక ఎమ్మెల్యే సైతం విస్మరిస్తున్నారని విమర్శించారు. ఈ అంశాలపై 'ఇదేం కర్మ-ఈ రాష్ట్రానికి' అనే కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సమావేశంలో టిడిపి మండల అధ్యక్షులు ఎన్.లక్ష్మీనారాయణ, ఇతర నాయకులు, టిడిపి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జీవో అమలు కోసం నిరసన

ప్రజాశక్తి - పెదకూరపాడు

పెంచిన కూలి రేట్ల జీవోను అమలు చేయాలని ఎఐటియుసి నాయకులు మునగోటి శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు హమాలీలతో మంగళవారం ఒంటికాలుపై నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాగేశ్వరరావు, సుధాకర్, రాజారావు, ఏడుకొండలు పాల్గొన్నారు.

వ్యాధులపై అవగాహనకు కళాప్రదర్శనలు

ప్రజాశక్తి - వినుకొండ

హెచ్ఐవి సోకిన వ్యక్తుల పట్ల వివక్షత చూపవద్దని, ఎయిడ్స్‌ను ప్రజలంతా సమిష్టిగా తరిమికొట్టాలని కళాబృందం తమ ప్రదర్శనల ద్వారా చాటిచెప్పింది. ఏపీ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా వైద్యారోగ్య శాఖ, ఎయిడ్స్ నివారణ, నియంత్రణ, హాండ్స్ ఆఫ్ కంపాషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని శివయ్య స్తూపం, బస్టాండ్ సెంటర్లలో నాటికలు, పాటల ద్వారా హెచ్ఐవి/ఎయిడ్స్, టీబీ, లేప్రసీ తదతర వ్యాధులపై అవగాహన కోసం ప్రచారం చేపట్టారు. హెచ్ఐవి సోకిన వారికి ఎఆర్‌టి సెంటర్ ద్వారా ఉచితంగా మందులు ఇస్తారని, వాటి ద్వారా తమ జీవిత కాలాన్ని పొడిగించుకునే అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ ఆనంద్ బెంజిమెన్, ప్రాజెక్ట్ మేనేజర్ ఉదయ్ రాజు, డేటా మేనేజర్ జాయ్‌బాబు, ఎఎన్ఎం వాసవి, ఔట్ రిచ్ వర్కర్స్ ఆశా, మణికంఠ, కళాజాతా బృంద సభ్యులు కె.ప్రసాద్, శ్రీశైలం, సాయి శ్రీను, లక్ష్మీ, విజయ్ కుమార్, రాజు పాల్గొన్నారు.

ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నా..

ప్రజాశక్తి - నూజెండ్ల

మరమ్మతుల కారణంగా వినుకొండ - నూజెండ్ల ఆర్ అండ్ బి రహదారి రైల్వే బ్రిడ్జిని మూసేశారు. దీంతో ఆ మార్గంలో నిత్యం ప్రయాణించే వేలమంది రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది. డైవర్షన్ మార్గం ఏర్పాటు చేయాల్సిన అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. అంబేద్కర్ నగర్ సమీపంలో డైవర్షన్ రోడ్డు మరమ్మతులైనా చేయడం లేదని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఏనుగుపాలెం వైపు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు రైల్వే గేట్‌తో తరచూ సమస్యలొస్తున్నాయని, డైవర్షన్ రోడ్డుతో మరికొంత తలనొప్పిగా తయారైందని ప్రయాణికులు వాపోతున్నారు. ఈ సమస్యపై ఇప్పటికైనా స్పందించాలని కోరుతున్నారు.

వాసవి క్లబ్ జిల్లా గవర్నర్‌గా విజయలక్ష్మి

ప్రజాశక్తి - వినుకొండ

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా నూతన గవర్నరుగా వినుకొండకు చెందిన ఖజ్జాయం విజయలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా ఎన్నికల అధికారి పొట్టి హనుమంతురావు మంగళవారం ప్రకటించారు. పిడుగురాళ్ల పట్టణంలోని రాయల్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన 18వ జిల్లా వార్షిక సమావేశంలో నూతన గవర్నర్‌తో జూలకంటి శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేయించారని తెలిపారు. ఇదిలా ఉండగా ఈ ఏడాది చేసిన సేవలకు గాను వినుకొండ వాసవి క్లబ్, వనిత క్లబ్, యూత్ క్లబ్‌లు పలు అవార్డులు పొందినట్లు తెలిపారు.

అధికారులతో మాట్లాడుతున్నఅడిషనల్ కమిషనర్ హేమమాలిని

చెత్త పన్ను వసూళ్లలో సమస్యలుంటే చెప్పండి

అడిషనల్ కమిషనర్ హేమమాలిని

ప్రజాశక్తి - మంగళగిరి

చెత్తపన్ను వసూళ్లలో ఏవైనా సమస్యలుంటే చెప్పాలని మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ హేమమాలిని అధికారులను కోరారు. మంగళవారం కార్పొరేషన్ కార్యాలయంలో మెప్మా ఆర్‌పిలు, సిబ్బందితో ఆమె సమావేశం నిర్వహించారు. తమ వార్డుల పరిధిలో 100శాతం చెత్త పన్ను వచ్చేలా చూడాలని తెలిపారు. చెత్త పన్ను వసూళ్లలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతి సెక్రటరీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జయరావు కుటుంబ సభ్యులతో మంత్రి నాగార్జున

జయరావు కుటుంబానికి మంత్రి నాగార్జున పరామర్శ

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక చినరావూరు తోటలో మృతి చెందిన వైద్య ఆరోగ్యశాఖ విశ్రాంతి ఉద్యోగి మేరుగ జయరావు(89) కుటుంబ సభ్యులను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున మంగళవారం రాత్రి పరామర్శించారు. బాపట్ల పురపాలక సంఘం కౌన్సిలర్‌గా కూడా పనిచేసిన జయరావ్ అనారోగ్యంతో గుంటూరు వైద్యశాలలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. ఈ సందర్భంగా జయరావు స్వగహానికి విచ్చేసిన మంత్రి జయరావు చిత్రపటానికి నివాళులు అర్పించారు. కుటుంబ సబ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఎరేపల్లె మునిసిపల్ కమిషనర్ బి. పార్థ సారధి, దర్శకులు కనపర్తి రత్నాకర్, పారిశ్రామిక వేత్త పి. జితేంద్ర, బ్లూ ట్రీ సొల్యూషన్స్ డైరెక్టర్ తమనం రాకేష్, రాజేష్, మాజీ కౌనిలర్లు యల్లంకి రాధ, మన్నవ ప్రభాకర్, పట్టణ ప్రముఖులు వున్నారు.

ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరు తమవంతుగా కృషి చేయాలని, కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ అగ్రికల్చర్ విభాగాధిపతి డాక్టర్ పి. సెంథిల్ మురుగన్ పేర్కొన్నారు. మంగళవారం మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చిర్రావూరిలో వర్సిటీ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ జరిగింది. ఎయిడ్స్ పట్ల అవగాహన పెంచుకొని మసులుకోవాలని, నివారణ ఒక్కటే మార్గం అని డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ సిహెచ్ హనుమంతరావు తెలిపారు. అంతేకాకుండా వ్యాధి గురించి తెలుసుకొని, అది రాకుండా జాగ్రత్త పడాలని అన్నారు. ద్వేషించాల్సింది ఎయిడ్స్‌ను వ్యాధిగ్రస్తులను కాదని విద్యార్థులు నినాదాలతో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కర చలనం చేయడం ద్వారా, కలిసి భోజనం చేయడం వలన ఎయిడ్స్ వ్యాధి వ్యాపించదని, హెచ్ఐవి ఉన్న రక్తం ఎక్కించుట, ఒకరికి వాడిన సూది మరొకరికి వాడుట, సురక్షితమైన సెక్స్ తదితర కారణాలవల్ల ఎయిడ్స్ వ్యాపిస్తుందని ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అబ్దుల్ బాసిత్ అన్నారు. అసోసియేట్ డీన్ డాక్టర్ కె రూతు రమ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ పి శ్రీకాంత్ రెడ్డి, ర్యాలీలో పాల్గొన్న వాలంటీర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అతుల్ సింగ్, సుదీప్తి, రీతాంజలి మెహర్, మానస, పార్థ బెనర్జీ, వి జీ కష్ణమూర్తి, పి సురేష్, జి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బాలిక విద్యను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలి

మాట్లాడుతున్న చైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదా నశీం

ప్రజాశక్తి-తెనాలి

మహిళలు, చిన్నారులపై హింసను వ్యతిరేకించాలని, మహిళలు విద్యాధికులు కావాలని, బాలికా విద్యను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదానశీం అన్నారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మహిళలు, చిన్నారులపై హింసకు వ్యతిరేకంగా నిర్వహించిన సదస్సులో చైర్‌పర్సన్ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. మహిళలు, విద్యార్థులు, చిన్నారులపై జరిగే హింసను ప్రతిఘటించాలన్నారు. మహిళలు అర్థికంగా, విద్యాపరంగా చైతన్యవంతులు కావాలని, స్త్రీ పురుషులిరువురూ సమానమేనన్నారు. ఐసిడిఎస్ పిడి మనోరంజని మాట్లాడుతూ ఈనెల డిసింబర్ 10వరకూ అవగాహన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. సిడిఎఓ గీతాంజలి, ఏపిఎం కె.జయశ్రీ సదస్సులో ప్రసంగించారు. కార్యక్రమంలో అడిషనల్ సిడిపిఓ విజయశ్రీ, మెప్మా సిఎంఎంఓ మాధవరావు, అరుణ, లాయల్ కౌన్సిలర్ విజయలక్ష్మి, సూపర్‌వైజర్ ఎం.సుచిత్ర పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ప్రజాశక్తి పెదనందిపాడు రూరల్

సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారిని కిరణ్మయి

మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం నుండి ప్రారంభిస్తున్నామని కాకుమాను మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి అన్నారు. శనివారం కాకుమాను మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపిపి రామినేని శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండలంలో వరి పంట వేసిన 11 గ్రామాలలో రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేపడుతున్నామన్నారు. క్లస్టర్ కేంద్రాలుగా కాకుమాను, బీకే పాలెం, చిన్న లింగాయపాలెం కేంద్రాలు పనిచేస్తాయన్నారు, 75 కేజీల ఏ గ్రేడ్ ధాన్యం రూ.1545లు, సాధారణ రకం 75 కేజీలు రూ.1530లకు కొనుగోలు చేస్తారని పేర్కొన్నారు. రవాణా చార్జీలు, గోతాముల ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందన్నారు. తేమ 17 శాతం లోపు ఉండాలని, ఇతర నాణ్యత ప్రమాణాలు తప్పకుండా పాటించాలన్నారు. మండల తహశీల్దార్ జె ప్రసాద్ రావు, ఎంపిడిఓ శరత్ బాబు, జడ్పిటిసి షేక్ గుల్జార్ బేగం వివిధ శాఖల అధికారులు పలు గ్రామాల ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన సదస్సు

మాట్లాడుతున్న తూమాటి భాస్కర్

ప్రజాశక్తి- మేడికొండూరు

యూనివర్సల్ కళాశాలలో ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా వారి స్వీప్ డ్రైవ్ ఓటు హక్కు పై అవగాహన సదస్సు మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తూమాటి భాస్కర్ నాయుడు విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. ఓటు హక్కు రాజ్యాంగం కల్పించే ఒక గొప్ప వరమని, మన భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా వర్ధిల్లడానికి ఈ ఓటు హక్కు ప్రధానమని, విద్యార్థులందరూ ఓటు హక్కు గురించి సంపూర్ణ అవగాహన పొందాలని తెలియజేశారు. తహశీల్దార్ జి.కరుణకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఏ విధంగా ఓటు హక్కును పొందగలరు ఏ ఫారం నింపాలి, ఎవరికి పంపాలి ఆన్లైన్లో ఎలా నమోదు చేసుకోవాలి, అనే విషయాల గురించి వివరించారు. కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ రెవరెండ్ ఫాదర్ మాలపాటి మర్రెడ్డి మాట్లాడుతూ ఓటు హక్కు పై ప్రతి ఒక్కరికి అవగాహన ఎంతో అవసరమిని తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. కేశవరెడ్డి , డోకిపర్రు వీఆర్వో, వాలంటీర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజే డిగ్రీ కళాశాలలో..

మంగళగిరి రూరల్: ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు ఎంతో కీలకమని,18 ఏళ్లు నిండిన యువతి యువకులు అందరూ విధిగా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని తహశీల్దార్ జీవి రాంప్రసాద్ సూచించారు. మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి ఆత్మకూరు గణపతి నగర్ విజె డిగ్రీ కళాశాలలో మంగళవారం ఓటు హక్కు నమోదు పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజే కళాశాల కరస్పాండెంట్ ప్రగడ రాజశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఒక్క ఓటు తేడాతో ముఖ్యమంత్రి అభ్యర్థులే ఓడిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. దీనిని దృష్టిలోఉంచుకొని ప్రతి ఒక్కరూ ఓటు విలువ తెలుసుకోవాలన్నారు. ఓటర్ కార్డులో తప్పులు ఉంటే సవరణ చేయించుకోవాలని ఓటు కార్డుకు ఆధార్ కార్డును అనుసంధానం చేసుకోవాలని ఆయన తెలిపారు. 200 మంది విద్యార్థులకు ఓటు నమోదు కార్యక్రమం విజే కళాశాలలో ఈ నెల 30 న జరుగుతుందని తహశీల్దార్ తెలిపారు. ఆత్మకూరు పంచాయతీ సెక్రెటరీ సీతామహాలక్ష్మి,విఆర్వో సుష్మ,ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

కె.ఎల్.యులో..

తాడేపల్లి రూరల్: ప్రతి ఒక్కరూ ఓటు విలువ తెలుసుకోవాలని తాడేపల్లి మండల తహశీల్దార్ వాకా శ్రీనివాసులు రెడ్డి అన్నారు. మంగళవారం ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీ ప్రాంగణంలో ప్రభుత్వం నిర్దేశించిన స్వీప్ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో యువత ఓటు కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ఈ సదస్సుకు గౌరవ అతిథిగా మంగళగిరి తహసీల్దార్ జి.వి.రాంప్రసాద్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ చాన్సలర్ డాక్టర్ జి పి వర్మ , ప్రో.వైస్ చాన్సలర్ డాక్టర్ ఎన్.వెంకటరామ్ , డీన్ సలహాదారు హబీబుల్లాఖాన్, అసోసియేట్ డీన్ రుత్ రమ్యా తదితరులు పాల్గొన్నారు కె.ఎల్. విశ్వవిద్యాలయం లో ఆయా విభాగాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కృష్ణ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అభిమానులు

పెదపరిమిలో సూపర్‌స్టార్ కృష్ణకు నివాళి

ప్రజాశక్తి - తుళ్లూరు

మండలంలోని పెద పరిమిలో సూపర్ స్టార్ కృష్ణ సంతాప సభ మంగళవారం జరిగింది. గ్రామానికి చెందిన ఘట్టమనేని వంశీయులతో పాటు, సూపర్ స్టార్ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో 1500 మందికి అన్నదానం చేశారు.స్థానిక ఆంజనేయస్వామి విగ్రహం సెంటర్లో ఏర్పాటు చేసిన సంతాప సభలో గ్రామ పెద్దలు, పలు పార్టీల నాయకులు సూపర్ స్టార్ కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పలు చిత్రాలు నిర్మించి కోట్లాది మంది అభిమానుల హృదయాలను గెలుచుక ున్నారని కొనియాడారు. కార్యక్రమంలో నంబూరు వెంకట్రామయ్య, కె.శ్రీనివాసరావు, ఘట్టమనేని నరసింహారావు, అక్కల లక్ష్మీనారాయణ రెడ్డి ,నంబూరు రఘునాదరావు,బాబూరావు, మాదల మహేంద్ర, పుట్టి సుబ్బారావు, కె.రాజేష్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బాలాజి గ్యాస్ కంపెనీ అధినేత మనోజ్ కుమార్ కన్నుమూత

టిడిపి అధినేత చంద్రబాబు సహా పలువురు సంతాపం

ప్రజాశక్తి-తాడేపల్లి, తాడేపల్లి రూరల్

దండమూడి మనోజ్‌కుమార్ (ఫైల్)

ప్రజాశక్తి - తాడేపల్లి : తాడేపల్లి బాలాజి గ్యాస్ కంపెనీ అధినేత, టిడిపి సీనియర్ నాయకులు, దండమూడి మనోజ్‌కుమార్ (60) మంగళవారం మృతిచెందారు. ఆయన గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడు తున్నాడు. విజయవాడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. తాడేపల్లి ప్రాంతంలో ప్రప్రథమంగా హెచ్‌పి గ్యాస్ డీలర్‌షిప్ తీసుకొని ఈ ప్రాంత ప్రజలకు గత 20 సంవత్సరాలుగా సేవలు అందిస్తున్నారు. ఆయన భార్య దండమూడి శైలజారాణి 2014లో తాడేపల్లి జడ్పిటిసిగా ఎన్నికై సేవలు అందించారు. విజయవాడ గ్యాస్ కంపెనీ పేరుతో వ్యాపారాన్ని ప్రారంభించిన ఆయన అంచెలంచెలుగా పైకి ఎదిగారు. ఆయన స్వగ్రామం తాడేపల్లి మండలంలోని చిర్రావూరు గ్రామం. చిర్రావూరు గ్రామ సర్పంచ్‌గా కూడా ఆయన పనిచేశారు. మనోజ్‌కుమార్ మృతదేహాన్ని విజయవాడలోని ఆయన స్వగృహంలో ఉంచారు. మనోజ్‌కుమార్ మృతదేహాన్ని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేశ్, మంగళగిరి, తాడేపల్లికి చెందిన పలువురు టిడిపి, వామపక్షాల నాయకులు సందర్శించి సంతాపం తెలిపారు. కుటుంబసభ్యులకు సానుభూతి వ్యక్తపరిచారు. తాడేపల్లి మండల అధ్యక్షులు అమర సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, మండల కో-ఆర్డినేటర్ కాట్రగడ్డ మధు, మండల మాజీ అధ్యక్షులు కొమ్మా రెడ్డి కిరణ్, మండల ఉపాధ్యక్షులు జి. రమేష్, సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి, సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు, సిపిఐ మండల సమితి నాయకులు ముసునూరు సుహాస్, టిడిపి గ్రామ అధ్యక్షులు వీరిశెట్టి శ్రీనివాసరావు, పిల్లి రమేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన మార్కెట్ యార్డు చైర్మన్ కృష్ణ

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన వంపుగళ్ళ కృష్ణ మంగళవారం ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. స్థానిక లెక్చరర్స్ కాలనీలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసిన ఆయన తనను యార్డు వైస్ చైర్మన్‌గా ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. యార్డు అభివృద్ధికి, రైతు సంక్షేమానికి పాటుపడాలని ఎమ్మెల్యే ఆయనకు సూచించారు. నాయకులు ఎన్.సుబ్రహ్మణ్యం, బాప నయ్య, వి.దానియేలు, జ్యోతుల ప్రసాద్, వంపుగళ్ళ శ్రీను, బుంగా గోపి, వి.ఆనంద రావు, జె.ఏసు రత్నం పాల్గొన్నారు.

గోతాలు అందిస్తాం : డిఎం లక్ష్మీ

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రైతులకు ధాన్యం విక్రయించుకోవడానికి గోతాలను అందుబాటులో ఉంచామని పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజరు జి.లక్ష్మీ తెలిపారు. మంగళగిరిలో రైతులకు గోతాలు అందుబాటులో లేవని మంగళవారం ప్రజాశక్తి దినపత్రికలో వచ్చిన వార్తకు ఆమె స్పందించారు. రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నేడు గుంటూరు కౌన్సిల్ భేటి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం బుధవారం ఉదయం 10.30 గంటలకు కలెక్టరేట్‌లోని శంకర్ మినీ కాన్ఫరెన్సు హాలుతో నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి మేయర్ కావటి మనోహర్ నాయుడు అధ్యక్షత వహించనున్నారు. గుంటూరు కార్పొరేషన్ కార్యాలయంలో సమావేశం మందిరంలో రిపేర్లు కొనసాగుతుండటంతో మూడు నెలల కాలపరిమితి పూర్తి అయిన నేపథ్యంలో ఈ సమావేశాన్ని తొలి సారిగా కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్నారు. చట్ట ప్రకారం సంబంధిత కార్యాలయంలో నిర్వహించాల్సిఉన్నా సమావేశ మందిరం అందుబాటులో లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. సమావేశంలో భూ గర్భ డ్రైనేజి పనులు, రహదారుల విస్తరణ, శానిటేషన్ తదితర సమస్యలపై చర్చించనున్నారు. మొత్తం 62 ప్రశ్నలు, వివిధ అంశాలపై సమావేశం జరగనుంది.

కిట్స్‌లో బ్లడ్ గ్రూప్ పరీక్షలు

ప్రజాశక్తి-గుంటూరు

కిట్స్ ఇంజినీరింగ్ కాలేజిలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బి.టెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు బ్లడ్ గ్రూప్ పరీక్షలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు తమ బ్లడ్ గ్రూప్ తెలుసుకోవటం తప్పనిసరి అని, అత్యవసర సమయంలో రక్తదానం చేయటానికి ఉపయోగపడుతుందని ఈ బ్లడ్ గ్రూప్ పరీక్షలు ఏర్పాటు చేసినట్లు కళాశాల ఛైర్మన్ కోయి సుబ్బారావు చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఛైర్మన్ సుబ్బారావు, సెక్రెటరీ కోయి శేఖర్ ప్రారంభించగా, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు, డైరెక్టర్ డాక్టర్ కె.హరిబాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ చంద్రారెడ్డి పాల్గొన్నారు.

రక్త పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

మాట్లాడుతున్న ఫార్మసీ కౌన్సిల్ రిజిస్ట్రార్

హిందూ కాలేజీలో ముగిసిన ఫార్మసీ వారోత్సవాలు

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కాలేజిలో మంగళవారం జాతీయ ఫార్మసీ వారోత్సవాల ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల ఛైర్మన్ జూపూడి రంగరాజు అధ్యక్షతన జరిగిన వేడుకలలో ఫార్మసీ కౌన్సిల్ రిజిస్ట్రార్ ఎన్.రామమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కళాశాలలో ఫార్మసీ ఆఫ్ ది వరల్డ్ ఇండియా అనే థీమ్‌పై వారంరోజులపాటు నిర్వహించిన కార్యక్రమాలను జూపూడి రంగరాజు వివరించారు. ఫార్మసీ కౌన్సిల్ రిజిస్ట్రార్ రామమూర్తి మాట్లాడుతూ ఫార్మసీ నిపుణులు తాను ఎంచుకున్న రంగంలో సమాజసేవ చేసి, ఫార్మసీ వత్తికి మంచి గౌరవం పొందే విధంగా విధులు నిర్వహించాలన్నారు. కళాశాలలో ఔషధ సమాచార కేంద్రం ప్రారంభించి, విద్యార్థులకు, సంబంధిత సభ్యులకు ఔషధ వినియోగంపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేసారు.కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదనరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రవికుమార్, ఫార్మా.డి డైరెక్టర్ డాక్టర్ పి. సీతారామయ్య, రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.గోవిందరాజన్ ప్రసంగించారు.

విద్యార్థులతో కరస్పాండెంట్, ప్రిన్సిపాల్

సౌత్‌జోన్ పోటీల్లో కెఎల్‌పి విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి-గుంటూరు : సిబిఎస్ఇ బోర్డు ఈనెల 25-27 తేదీలలో హైదరాబాద్, నల్గొండలలో నిర్వహించిన సౌత్‌జోన్ అంతర్ పాఠశాలల ఆటల పోటీల్లో స్థానిక కెఎల్‌పి సీనియర్ సెకండరీ విద్యార్థులు ప్రతిభ చూపారని పాఠశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ తెలిపారు. వాలీబాల్ పోటీల్లో ద్వితీయ స్థానం, కబడ్డీలో ద్వితీయ స్థానం సాధించి, జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనటానికి అర్హత సాధించారన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణ ప్రసాద్ విజేతలకు జ్ఞాపికలు, పతకాలు అందజేసి అభినందించారు. విద్యార్థులను అభినందించిన వారిలో ప్రిన్సిపాల్ వై.రథినీచౌదరి, నాగార్జునా ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, పాఠశాల వ్యవస్థాపకులు డాక్టర్ కె.బసవపున్నయ్య, పాఠశాల ఏఒ కె.వెంకట్రావు తదితరులున్నారు.

నేతన్న నేస్తం ద్వారా చేయూత

రాష్ట్ర స్థాయి చేనేత వస్త్ర ప్రదర్శన ప్రారంభోత్సవంలో వక్తలు

ప్రజాశక్తి-గుంటూరు

చేనేత వస్త్రాల అమ్మకం ద్వారా చేనేత పరిశ్రమను అభివృద్ధి చేసి, నేత కార్మికుల జీవన స్థితిగతులను మెరుగు పరిచేందుకు ప్రభుత్వం చేనేత వస్త్ర ప్రదర్శనలను ఏర్పాటు చేస్తుందని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి కె.సునీత తెలిపారు. మంగళవారం రాజాగారి తోటలోని టీటీడీ కళ్యాణ మండపంలో రాష్ట్ర చేనేత వస్త్ర ప్రదర్శన-2022ను సునీత జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, జెడ్పీ ఛైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా, ఎమ్మెల్సీలు డొక్కా మాణిక్య వరప్రసాద్, మురుగుడు హనుమంతరావు, జెసి రాజకుమారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సునీత విలేకరులతో మాట్లాడుతూ చేనేత వస్త్ర ప్రదర్శన డిసెంబర్ 12 వరకు కొనసాగుతుందని, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన చేనేత వస్త్రాలు ఈ ప్రదర్శనలో అందుబాటులో ఉన్నాయన్నారు. జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి మాట్లా డుతూ జిల్లాలోని ప్రజలతోపాటు, ప్రభుత్వ ఉద్యోగులందరు వస్త్ర ప్రదర్శనలు సందర్శించి, కొనుగోలు చేయాలని కోరారు. డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ స్థానికంగా లభించే చేనేత వస్త్రాలు కొనుగోలు ద్వారా ఉపాధి అవకాశాలు పెరగటంతో పాటు దేశ ఆర్థిక అభివద్ధికి సాధ్యమవుతుందన్నారు. మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ చేనేత పరిశ్రమను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతన్న నేస్తం ద్వారా నేత కార్మికులకు ప్రతి ఏటా రూ.24 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు భవానీ, దేవళ్ళ రేవతి, చేనేత, జౌళిశాఖ సంయుక్త సంచాలకులు నాగేశ్వరరావు, ప్రాంతీయ సంచాలకులు నాగేశ్వరరావు, ఎన్‌హెచ్‌డీసీ రీజనల్ మేనేజర్ సకోడియా, వీవర్స్ సర్వీస్ సెంటరు ఉప సంచాలకులు టీఎస్ఎన్ రెడ్డి, టెక్స్ టైల్స్ కమిటీ ఏడీ హరిబాబు, జిల్లా చేనేత, జౌళి శాఖ ఏడీ వనజ పాల్గొన్నారు.

చేనేత ప్రదర్శన ప్రారంభించిన చీఫ్ సెక్రెటరీ సునీత, కలెక్టర్ తదితరులు

అటవీ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు నేచర్ క్యాంప్

ప్రజాశక్తి - విజయపురిసౌత్

నేచర్ క్యాంప్‌లో భాగంగా అటవీ శాఖ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బివిజి శ్రీనివాసులు ఆధ్వర్యంలో మంగళవారం సిరిగిరిపాడులోని గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు మంగళవారం ఉచితంగా నాగార్జున కొండను సందర్శించారు. స్థానిక లాంచీ స్టేషన్ నుంచి నాగసిరి లాంచీలో అటవీ శాఖ అధికారులు, విద్యార్థులు నాగార్జున కొండకు చేరుకున్నారు. విద్యార్థులకు అక్కడ మ్యూజియంలోని బుద్ధుని చరిత్ర, పాలరాతి విగ్రహాలను, శిల్పాలను, పురాతన కాలంలోని పనిముట్లను, మాన్యుమెంట్స్ అయిన శ్రీ చైత్యం, మహాస్తూపం, 9 అడుగుల బుద్ధుని పాల రాతి విగ్రహం గురించి ఫారెస్ట్ అధికారులు వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కుసుమ కుమారి, ఎఫ్‌బిఒ కె.విజయనిర్మల, శ్రీనివాసులు, జి. అనిల్ కుమార్ పాల్గొన్నారు.

సాగర్‌లోని మ్యూజియం వద్ద విద్యార్థులతో అటవీ శాఖ అధికారులు

నగరంలో వెండింగ్ పాలసీ అమలుకు చర్యలు

- నగర కమిషనర్ కీర్తి చేకూరి

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరు నగరంలో వీధి వ్యాపారులను గుర్తించి, వారికి వెండింగ్ పాలసీ అమలుకు చర్యలు తీసుకుంటున్నామని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. మంగళవారం కమిషనర్ చాంబర్‌లో పట్టణ ప్రణాళిక అధికారులు, మెప్మా సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు, వెండింగ్ కమిటీ సభ్యులతో నగర వెండింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ వీధి వ్యాపారులకు ఎటువంటి సమస్యలు లేకుండా సమగ్ర విధానం తీసుకురానున్నామని తెలిపారు. ఇప్పటివరకు నగరంలో షుమారు 4800 మంది వీధి వ్యాపారులను గుర్తించడం జరిగిందని, వీరు కాకుండా నగరంలో ఇంకా ఎవరైనా ఉంటే కమిటి సభ్యులు తర్వాత సమావేశంలో వివరాలు అందించాలన్నారు. వీధి వ్యాపారులపై జరిగే వేధింపులపై అవగాహన ఉందని, వారి సమస్యల పరిష్కారానికి త్వరలోనే చర్యలు తీసుకుంటామన్నారు. గుర్తించిన వ్యాపారులకు గుర్తింపు కార్డులు, వెండింగ్ సర్టిఫికేట్స్ అందించడం, వెండింగ్ జోన్లు ఏర్పాటు చేసి, ఆయా జోన్లలో వీధి వ్యాపారులకు మార్కింగ్ ఇస్తామన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో వీధి వ్యాపారులు ఎదుర్కొనే సమస్యలపై ఆయా సంఘాల ప్రతినిధులుగానీ, వెండింగ్ కమిటీ ప్రతినిధులు తమ దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. అనంతరం వెండింగ్ పాలిసిలో బైలా, గ్రీన్, రెడ్, అంబర్ వెండింగ్ జోన్ల వివరాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా కమిటి సభ్యులకు వివరించారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, సిటీ ప్లానర్ మూర్తి, డిప్యూటీ సిటీ ప్లానర్ కోటయ్య, ఏ.సి.పి.లు కాలేష, బాబురావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కామేశ్వరరావు

సైబర్ నేరాల నుండి ఖాతాదారుల్ని కాపాడాలి

సిజిజిబి ఛైర్మన్ కామేశ్వరరావు

ప్రజాశక్తి-గుంటూరు : బ్యాంకుల్లో సైబర్ నేరాల నుంచి ఖాతాదారులకు రక్షణ కల్పించాలని చైతన్య గ్రామీణ గోదావరి బ్యాంకు ఛైర్మన్ కామేశ్వరరావు అన్నారు. జెడ్పీ సమావేశ మందిరంలో మంళవారం బ్యాంకు ఖాతాదారుల హక్కులు జాతీయ సమగ్ర అవగాహన డిజిటల్ కరెన్సీ, సైబర్ నేరాల నియంత్రపై లీడ్‌బ్యాంక్, సిజిజిబి ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. యూనియన్ బ్యాంకు డిజిఎం కుందన్‌లాల్ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. యల్‌డిఎం ఈదర రాంబాబు అధ్యక్షతన జరిగిన సదస్సులో కామేశ్వరరావు మాట్లాడుతూ బ్యాంకుల్లో సకాలంలో ఖాతాదారులకు మెరుగైన సేవలందించటానికి ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించాలన్నారు. నగదు రహిత చెల్లింపులు పెరిగేకొద్దీ సైబర్ నేరగాళ్లు ఖాతాదారులను మోసగిస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. యూనియన్ బ్యాంకు డిజిఎం కుందన్‌లాల్ మాట్లాడుతూ ఆర్‌బిఐ ఆదేశాల మేరకు ఖాతాదారుల అవగాహన కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొబైల్ బ్యాంకింగ్‌పై అప్రమత్తంగా ఉండాలని, డిజిటల్ కరెన్సీ పెరిగితేనే ఖాతాదారులకు సకాలంలో సేవలందుతాయన్నారు. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్‌యం పాండే మాట్లాడుతూ నగదు రహిత చెల్లింపులు పెరుగుతున్నాయని, డిజిటల్ కరెన్సీ వల్ల బ్యాంకుల పాత్ర పెరిగిందన్నారు. ఎల్‌డిఎం ఈదర రాంబాబు మాట్లాడుతూ బ్యాంకుల్లో ఖాతాదారులకు సాంకేతిక సేవలు అందించటానికి డిజిటల్ కరెన్సీ అమల్లోకి వచ్చిందన్నారు. ఆన్‌లైన్ బ్యాంకింగ్, మొబైల్, డిజిటల్, ఇంటర్నెట్ బ్యాంకింగ్‌లో సైబర్ నేరాలను అరికట్టటానికి ఖాతాదారుల్లో అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో ఇండియన్ బ్యాంక్ జిల్లా కోఆర్డినేటర్ జగదీశ్వరరావు, సిజిజిబి జిల్లా కోఆర్డినేటర్ సతీష్ తదితరులు ప్రసంగించారు.

ఉప్పలపాడు, వెంకటకృష్ణాపురం గ్రామాలకు

జిఎంసి ద్వారా తాగు నీరివ్వండి

మేయర్‌కు ఎమ్మెల్యే కిలారు రోశయ్య వినతి

ప్రజాశక్తి-గుంటూరు

ఉప్పలపాడు, వెంకటకృష్ణాపురం గ్రామాలకు గుంటూరు నగర పాలక సంస్థ నుండి తాగు నీటిని సరఫరా చేయాలని పొన్నూరు ఎమ్మెల్యే కిలారు రోశయ్య గుంటూరు నగర మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడుని కోరారు.ఈ మేరకు సంపత్ నగర్‌లోని ఆయన క్యాంపు కార్యాలయంలో మేయర్‌కు వినతిపత్రం అందచేశారు. పొన్నూరు నియోజకవర్గం, పెదకాకాని మండలంలోని ఉప్పలపాడు, వెంకటకృష్ణాపురం గ్రామాల ప్రజలు తాగు నీరు లేక గత 25 సంవత్సరాల నుండి ఇబ్బందులు పడుతున్నారని,ఈ రెండు గ్రామాలు గుంటూరు నగరానికి ప్రక్కనే ఉండటం వల్ల తాగు నీరు సరఫరా చేయుటలో ఎటువంటి ఇబ్బందులు ఉండవ న్నారు. అదేవిధంగా తాగు నీటి సరఫరాకు అవసరమైన అనుమతులను రాష్ట్ర ప్రభుత్వం నుండి తీసుకురావటం జరిగిందని, కావున సదరు రెండు గ్రామాలకు నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భం గా స్పందించిన మేయర్ జిఎంసి ఇంజినీరింగ్ అధికారులు, ఉన్నతాధికారులతో మాట్లాడి సదరు గ్రామాలకు తాగు నీరు సరఫరా చేయటానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మేయర్‌కు వినతి పత్రం ఇస్తున్న ఎమ్మెల్యే